RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:149 హైదరాబాద్, సోమవారం, 9 డిసెంబర్ 2024 పేజీలు: 12 వెల: 1.00



# నేరాల రొంపిలో బాలభారతం

గరికపచ్చ మైదానాల్లో సంతోషంగా గడిచిపోయిన బాల్యం ఎవరికైనా మధుర జ్ఞాపకమే. కానీ, అదంతా ఒకప్పటి మాట. దశాబ్దాల తరబడి ప్రభుత్వాల అసమర్థ నిర్వాకాలతో భ్రష్టుపట్టిన విద్యావ్యవస్థకు తోడు తల్లిదండ్రుల అశ్రద్ధ మూలంగా చిన్నారులు దారితప్పుతున్నారు. చక్కగా చదువుకొని వృద్ధిలోకి రావాల్సినవారు హత్యలు, అత్యాచారాలు మొదలు అనేక హేయ నేరాలకు ఒడిగడుతున్నారు. అక్షరజ్ఞానాన్ని అలవరిచి జీవితాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపట్ల కూడా కొందరు పిల్లలు అంతే కర్కశంగా వ్యవహరిస్తున్నారు. పాఠశాలకు ఆలస్యంగా వచ్చినందుకు మందలించారని మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఓ ప్రిన్సిపల్‌ను పన్నెండో తరగతి విద్యార్థి నాలుగు రోజుల క్రితం కాల్చి చంపేశాడు. రోజూ బడికి రావాలని హితవు చెప్పినందుకు ఛత్తీస్‌గఢ్‌లోని ధమ్తారీలో పదకొండో క్లాసు పిల్లాడు ఇద్దరు టీచర్లపై తాజాగా కత్తితో దాడిచేశాడు. ఏపీలోని రాయచోటిలో విద్యార్థులు చెయ్యిచేసుకోవడంతో మనోవేదనకు గురై ఉపాధ్యాయుడు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వెలువడ్డాయి. కట్టుతప్పుతున్న బాల్యానికి ప్రత్యక్ష నిదర్శనాలుగా ఇటువంటి దిగ్భ్రాంతికర ఉదంతాలెన్నో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్నాయి. భారతావని భవితకు ముంచుకొస్తున్న ముప్పును అవి చాటిచెబుతున్నాయి!

పార్కులో ఆడుకోవడానికి వచ్చిన తొమ్మిదేళ్ల చిన్నారిపై ఇటీవల నంద్యాల జిల్లాలో ముగ్గురు బాలురు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ విషయం బయటికి పొక్కకూడదని పాప ఉసురు తీశారు. అంతటి ఘోరానికి చేతులెలా వచ్చాయని పోలీసులు ప్రశ్నిస్తే- ఇంటర్నెట్‌లో వీడియోలు చూసి చేశామన్నారు వారు! గంటల తరబడి ఫోన్లకు అతుక్కుపోతున్న పిల్లలు- సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో వెల్లువెత్తుతున్న అశ్లీల, హింసాత్మక దృశ్యాలకు తీవ్రంగా ప్రభావితులవుతున్నారు. తల్లిదండ్రులిద్దరూ పనిచేస్తేగానీ కుటుంబాలు గడవని పరిస్థితి చాలాచోట్ల నెలకొంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లలు ఏం చేస్తున్నారో పట్టించుకునే తీరిక అమ్మానాన్నలకు ఉండట్లేదు. మరికొందరేమో కన్నబిడ్డలను అతిగా గారాబం చేస్తున్నారు. దాంతో చిన్నారులు వ్యసనాల ఊబిలో కూరుకుపోతున్నారు. ఫోన్లకు బానిసలవుతున్న బాలల్లో మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు ముమ్మరిస్తున్నాయి. నేర స్వభావమూ పెరుగుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు ఇటీవలి కాలంలో పాఠశాలల్లోకీ వెల్లువెత్తుతున్నాయి. ఆ మత్తు తలకెక్కినవారు దారుణంగా ప్రవర్తిస్తున్నారు. నైతిక విద్యాబోధనకు నీళ్లొదిలిన పాఠ్యప్రణాళికలు సైతం నవతరం గాడితప్పడానికి కారణమవుతున్నాయి!

మార్కులూ ర్యాంకులే పరమావధిగా నేటి చదువులు బండబారిపోయాయి. శారీరక, మానసిక వికాసానికి కీలకమైన ఆటలకు అవకాశం ఇవ్వకుండా పిల్లలతో పాఠాలను ఏకబిగిన బట్టీకొట్టించడం పరిపాటైంది. ఆ ఒత్తిడిలో, తమ ఆవేదనను ఆలకించేవారు లేని ఒంటరితనంలో ఎందరో పిల్లలు పెడదారులు పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అధికారిక లెక్కల ప్రకారం, 2022లో మైనర్లు చేసిన నేరాలకు సంబంధించి ఇండియాలో ముప్పై వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో మహిళలను వేధిస్తూ షీటీమ్స్‌కు పట్టుబడుతున్న వారిలో బాలురూ పెద్దసంఖ్యలో ఉంటున్నారు. సమాజ సమష్టి వైఫల్యానికి విషాద తార్కాణాలే ఇవన్నీ! పిల్లలను ఉత్తమ పౌరులుగా మలచడంలో కుటుంబాలు, విద్యాసంస్థలదే కీలక పాత్ర. తల్లిదండ్రులు చిన్నారులతో తగినంత సమయం గడుపుతూ వారికి మంచి చెడులు తెలియజెప్పాలి. తరగతి గదిలో విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ- వారిలో వివేకాన్ని, మానవీయతను ఉపాధ్యాయులు పెంపొందించాలి. చిన్నారుల పరిపూర్ణ వికాసానికి భరోసానిచ్చే విధానాలకే ప్రభుత్వాలు పెద్దపీట వేయాలి. అప్పుడే భావిభారతం సురక్షితమవుతుంది!

# ఒక్కొక్కటిగా.. పార్కింగ్ కాంప్లెక్సులు



హైదరాబాద్,, డిసెంబర్ 8

: సరైన పార్కింగ్ వసతి దొరికితే రోడ్లపై నిలిచే వాహనాలు తగ్గుతాయి. ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుంది. ఈ సూత్రాన్ని సాకారం చేసేందుకు జీహెచ్ఎంసీ శ్రీకారం చుట్టింది. గత సర్కారు నాంపల్లిలో ప్రారంభించిన 15 అంతస్తుల పార్కింగ్ కాంప్లెక్సు నిర్మాణం దాదాపు పూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వం సూచనతో కమిషనర్ ఆమ్రపాలి మరిన్ని కాంప్లెక్సుల నిర్మాణానికి నడుం బిగించారు. ఇటీవల ఓ కమిటీని నియమించారు. దీని ఆధ్వర్యంలో కొత్త పార్కింగ్ కేంద్రాల నిర్మాణానికి స్థలాల ఎంపిక, నూతన పార్కింగ్ విధానంపై చర్చలు మొదలయ్యాయి. కేబీఆర్ పార్కు ప్రధాన ద్వారం వద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పార్కింగ్ కేంద్రం నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

ప్రత్యేకతలు: కేబీఆర్ పార్కు విస్తీర్ణం 390 ఎకరాలు. రోజూ వందలాదిగా వస్తుంటారు. రద్దీ వేళల్లో వాహనాలు బారులు తీరుతున్నాయి. అక్కడ బహుళ అంతస్తుల పార్కింగ్ నిర్మించాలన్నది బల్దియా నిర్ణయం. ప్రైవేటు సంస్థ సొంత నిధులతో చేపట్టి, పదేళ్లపాటు నిర్వహణ చూసుకోవాలన్నది ప్రతిపాదన. ఆధునిక సాంకేతికతతో.. కార్లు, బైకుల పార్కింగ్‌కు జర్మనీ స్టాక్ పార్కింగ్ యంత్రాలను ఉపయోగిస్తారు. లిఫ్టు మాదిరి ఒక అంతస్తు నుంచి మరో అంతస్తుకు వాహనాలను తీసుకెళ్లడం, తిరిగి యజమానికి అప్పగించడం వంటి ప్రత్యేకతలుంటాయి. మొబైల్ యాప్‌ను రూపొందించి, పౌరులు పార్కింగ్ వసతిని రిజర్వు చేసుకునే వీలుంటుంది. అమీర్‌పేట్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, దిల్‌షుక్‌నగర్ వంటి రద్దీ ప్రాంతాల్లోనూ కాంప్లెక్సుల నిర్మాణానికి సర్వే జరుగుతోంది.

# వంట నూనెలు భగభగ

భగత్‌నగర్, డిసెంబర్ 8



:కేంద్ర ప్రభుత్వం వంట నూనెలపై 20 శాతం సుంకం విధిస్తూ నిర్ణయం తీసుకోవడంతో విపణిలో ధరలు మండిపోయాయి. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడంతో ఇబ్బందిపడుతున్న సామాన్యులు కేంద్ర నిర్ణయంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది. ఇదే అదనుగా భావించిన నూనె హోల్‌సేల్ వ్యాపారులు తమ దగ్గర ఉన్న నిల్వలను బ్లాక్ చేశారని ఆరోపణలున్నాయి. ఉదయం దుకాణాలను తెరిచి మధ్యాహ్నానికే మూసేయడమే ఇందుకు నిదర్శనం. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పొద్దుతిరుగుడు, పామాయిల్ నూనెలపై కేంద్రం సుంకం పెంచుతూ నిర్ణయం తీసుకొంది. ఇప్పటి వరకు బహిరంగ మార్కెట్‌లో లీటరుకు రూ.110 అమ్మిన పొద్దుతిరుగుడు పువ్వు నూనెను ఒక్కసారిగా రూ.140కు పెంచేశారు. రూ.90 ఉన్న పామాయిల్‌ను రూ.120కు పెంచి విక్రయించారు. ఇదే సమయంలో తగిన నిల్వలు లేవంటూ వినియోగదారులకు మొండిచెయ్యి చూపడంతో వారు ఎక్కువ ధరపెట్టి కొనుగోలు చేయాల్సి వచ్చింది.

ప్రజలపై భారం..జిల్లా కేంద్రంలోని ప్రకాశంగంజ్ కేంద్రంగా నిత్యం పొద్దు తిరుగుడు పువ్వు 2000 కాటన్లు, పామాయిలు 3000 కాటన్లు, 500 గ్రాముల ప్యాకెట్లు 500 కాటన్లు, 15 కిలోల బరువున్న నూనె డబ్బాలు 1000 వరకు విక్రయిస్తారు. ఒక్కో కాటన్‌లో లీటర్ బరువున్న 16 ప్యాకెట్లు ఉంటాయి. ఈ లెక్కన ఒక్కో ప్యాకెట్‌పై రూ.30 పెంచినా.. పొద్దుతిరుగుడు నూనెపై రూ.9,60,000, పామాయిల్‌పై రూ.14,40,000 అదనపు భారం పడుతోంది. కృత్రిమ కొరతను అరికట్టేది ఎవరు? సుంకం పెంచడంతోనే ధరలను పెంచుతున్న వ్యాపారులపై పర్యవేక్షణ చేసే అధికారం జిల్లాలో కరవైంది. గతంలో పౌరసరఫరాల శాఖాధికారులు అత్యవసర సరకుల చట్టం కింద వ్యాపారులు అడ్డగోలుగా ధరలు పెంచకుండా నియంత్రించేవారు. దాని స్థానంలో స్వేచ్ఛ వాణిజ్యం రావడంతో వారిప్కై అజమాయిషి కరవైంది. వారి వద్ద ఉన్న నిల్వలను దాచి.. కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. కనీసం వారి వద్ద ఉన్న నిల్వలను పాత ధరల్లో విక్రయించేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉంది.

# ఆమెకు ఆయనే సర్వస్వం



కరీంనగర్ డిసెంబర్ 8

:ఎన్నడూ నిన్ను విడిచిపోను.. జీవితాంతం తోడుంటాను.. నీ నీడనై నిలుస్తాను.. అని అగ్నిసాక్షిగా ప్రమాణం చేసి.. ఏడడుగులు నడిచిన ఆ అర్ధాంగి ఆయనలో సగభాగమై సపర్యలు చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటోంది.

స్త్రీ లేని సమాజం శూన్యం. పుట్టింట్లో కూతురిగా, అక్కగా, చెల్లెగా పెరిగి.. మెట్టింటా భార్యగా, కోడలిగా తన పాత్రను పోషిస్తోంది. ఏ మహిళా జీవితంలోనైనా జరిగేది ఇదే. మెట్టింటికి చేరిన ఆమె సర్వశక్తులు ఒడ్డి కుటుంబ బాధ్యతలు మోస్తోంది. భర్తే సర్వస్వం అని ఆయన సేవలో తరిస్తోంది. విధి వక్రీకరించి.. భర్త అనారోగ్యంతో మంచాన పడితే చంటి పిల్లలుగా సపర్యలు చేస్తోంది. కుటుంబానికి అండగా నిలవాల్సిన పెద్ద దిక్కు అచేతన స్థితిలోకి వెళ్తే.. అన్నీ తానై కుటుంబ బాధ్యతలు మోస్తోంది. అందుకే వారి సహనం, త్యాగం, శ్రమ వెలకట్టలేనివి. అలాంటి భార్యామణులకు జోహార్లు. సెప్టెంబరు మూడో ఆదివారం 'భార్యల అభినందన దినోత్సవం' సందర్భంగా భర్తలకు సేవలందిస్తున్న తీరుపై 'న్యూస్‌టుడే' కథనం. ఏడేళ్లుగా మంచానికే...మల్యాల మండలం మద్దుట్లకు చెందిన దూడ రవీందర్ తొమ్మిదేళ్లపాటు గల్ఫ్ వెళ్లి 2017లో సెలవుపై ఇంటికి వచ్చారు. అదే సంవత్సరం మార్చిలో తీవ్ర జ్వరంతో నడుము, కాళ్లు, చేతులు పని చేయకుండాపోయాయి. హైదరాబాద్ నిమ్స్‌లో రూ.6 లక్షలు వెచ్చించి చికిత్స అందించినా నయం కాలేదు. నాటి నుంచి భార్య లత తనకు స్నానం చేయించడం మొదలు అన్ని పనులు చేస్తోందని, ఆమె లేకపోతే తాను ఇప్పటి వరకు జీవించి ఉండేవాడిని కాదని కన్నీటి పర్యంతమయ్యారు రవీందర్. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ఎనిమిదేళ్లుగా కంటికి రెప్పలా..కరీంనగర్ గ్రామీణ మండలం నగునూరుకు చెందిన అన్నెమల్ల రవీందర్ కండక్టర్ ఉద్యోగం చేసేవారు. కిడ్నీ, గుండె సంబంధిత ఇబ్బందులతో ఉద్యోగం నుంచి తొలగించారు. ఉద్యోగం పోయిందనే మనస్తాపంతో పక్షవాతానికి గురై ఎనిమిదేళ్లుగా మంచానికే పరిమితమయ్యారు. రవీందర్ ఎడమకాలు, చేయి పూర్తిగా పని చేయవు. భార్య సుజాత ఎనిమిదేళ్లుగా సపర్యలు చేస్తోంది. పుట్టింటి వారు ఆర్థికంగా ఆదుకోవడంతో ఇద్దరు కుమారులను చదివించుకుంటోంది ఆమె. బయట వ్యవసాయ కూలీ పనులకు వెళ్దామంటే భర్త బాగోగులు చూసేవారు లేరు. కేవలం దివ్యాంగుల పింఛనే ఆ కుటుంబానికి ఆసరా అయింది. ప్రభుత్వం దయతలచి తన భర్తకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతోంది. కుటుంబానికి అన్నీ తానై..శంకరపట్నం మండలం చింతగుట్టకు చెందిన ఆడెపు రాజమౌళి 2012లో కూలీకి వెళ్లి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. పేద కుటుంబానికి చెందిన రాజమౌళికి చికిత్స కోసం పలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించినా నయం కాలేదు. మెదడు నరాలు దెబ్బతిని కాళ్లు చచ్చుబడి కదల్లేని పరిస్థితి ఏర్పడింది. 12 ఏళ్లుగా మంచానికి పరిమితమై ఆయన ఆలనాపాలనా భార్య తార చూస్తోంది. మరో వైపు కుటుంబం గడవడానికి కూలీ పనులకు వెళ్తుంది. ఇద్దరు కుమార్తెలు, కొడుకు ఉండగా వారికి వివాహాలు చేశారు. అచేతన స్థితిలో భర్త.. మానసిక వైకల్యంలో పిల్లలుకశవపట్నంకు చెందిన వైద్య మధుకర్ కరీంనగర్ కోతిరాంపూర్‌లో స్థిరపడ్డారు. భార్య మంజులతో వివాహమయ్యాక ఇద్దరు పిల్లలు జన్మించారు. వారిద్దరూ మానసిక వైకల్యంతో పుట్టడంతో కొంత ఆవేదనకు గురయ్యారు. ఈక్రమంలో భర్త మధుకర్ ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తుండగా ఏడు నెలల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. మంజుల అటు మానసిక వైకల్యంతో బాధపడుతున్న పిల్లలతోపాటు భర్తకూ సపర్యలు చేస్తోంది. పిల్లలకు ప్రభుత్వం నెలకు రూ.3 వేల చొప్పున ఇచ్చే పింఛన్ డబ్బులతోనే ఆ ఇల్లు గడుస్తోంది. భర్తకు స్నానం చేయించడం, తినిపించడం, నీళ్లు తాగించడం అన్నీ ఆమే చేస్తోంది. చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన గడుగు కనుకయ్యకు రెండేళ్ల క్రితం స్వల్ప పక్షవాతం వచ్చింది. ఆయనకు ఒక కాలు, చేయి పని చేయకుండాపోయాయి. అప్పటి నుంచి భార్య చంద్రమ్మ అన్నీ తానై సేవలందిస్తోంది. కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆరోగ్యం మెరుగయ్యేలా సపర్యలు చేస్తోంది. నిరుపేద కుటుంబం కావడంతో చంద్రమ్మ ఒక వైపు కూలీ పనులకు వెళ్తూ.. మరో వైపు భర్తకు సేవలందిస్తోంది. ఆయన ఎక్కువగా మంచానికే పరిమితం కాగా.. వైద్యుల సలహా మేరకు ఉదయం, సాయంత్రం నడిపిస్తూ.. వ్యాయామాలు చేయిస్తోంది.

# గంగాళం కాదు.. వ్యవసాయ బావే

నల్లబెల్లి , డిసెంబర్ 8

:రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు, జలాశయాలు నిండుకుండల్లా మారాయి. భూగర్భ జలాలు సమృద్ధిగా పెరగడంతో వ్యవసాయ బావులు గంగాళాన్ని తలపిస్తున్నాయి. ఇలా బకెట్‌తో నీటిని తోడుకునే పరిస్థితి ఉంది. గతంలో ఈ బావిలో 20 అడుగుల మేర లోపల నీరుండేదని స్థానిక రైతులు తెలిపారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామంలోని ఓ వ్యవసాయ బావి వద్ద తీసిన చిత్రమిది.



# జిల్లాలో గ్రామీణ ఓటర్లు 4,08,058



జూలపల్లి , డిసెంబర్ 8

:మండలం చీమలపేటలో ఓటరుజాబితా విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులుఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో గత కొద్ది రోజులుగా పంచాయతీ అధికారులు వార్డుల వారీగా ఓటరు జాబితా వడబోత చేపట్టి ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేశారు. జిల్లాలో 4,08,58 మంది గ్రామీణ ఓటర్లుగా నమోదయ్యారు. ఇందులో 2,01,164 పురుషులు, 2,06,881 మహిళలు, 13 మంది ఇతరుగా తేలారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఈనెల 21 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. ఆయా అంశాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. మహిళలే అధికంజిల్లాలో పల్లె ఓటర్లలో మహిళలే పైచేయిగా నిలిచారు. జిల్లా మొత్తం ఓటర్లలో 49.30 శాతం పురుషులు, 50.70 శాతం మహిళలుగా నమోదయ్యారు. ముసాయిదా ఓటరు జాబితాపై ఈనెల 18న జిల్లా స్థాయిలో కలెక్టర్, 19న మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తారు. ఈనెల 26లోపు అభ్యంతరాలను పరిశీలించనున్నారు. 28న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.

# తలా కొంత పంచుకున్నారు..!

వరంగల్, డిసెంబర్ 8

కార్పొరేటర్లలో అసంతృప్తిని చల్లబరిచేందుకు గ్రేటర్ వరంగల్ పాలకవర్గం కొత్త ఎత్తుగడ వేసింది. డివిజన్‌కు రూ.5 లక్షల నామినేషన్ పనుల చొప్పున తాయిలాలు అందించారు. టెండర్ లేకుండానే కార్పొరేటర్ సూచించిన అత్యవసర పనులు గుత్తేదారుకు కేటాయించారు. అధికార కాంగ్రెస్ కార్పొరేటర్లకు ఇవ్వడం, ప్రతిపక్ష భారాస, భాజపా వారికి మొండిచేయి చూపడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 24న జరగనున్న కౌన్సిల్ సమావేశంలో తేల్చుకుంటామంటున్నారు. ప్రతిపక్ష కార్పొరేటర్లు ఇంజినీరింగ్ అధికారులను నిలదీస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బల్దియా సాధారణ నిధులు(జనరల్ ఫండ్స్) కేటాయింపులు వివాదాస్పదమయ్యాయి. నగరంలోని 66 డివిజన్లలో ప్రజలు చెల్లించే పన్నుల సొమ్మును సాధారణ నిధులుగా మహా నగరపాలక సంస్థ వార్షిక పద్దు(బడ్జెటు)లో చూపిస్తారు. అన్ని డివిజన్లకు పార్టీలకతీతంగా నిధులు కేటాయించేవారు. కేవలం కాంగ్రెస్ కార్పొరేటర్లకు నామినేషన్ పనులు ఇచ్చారు. తమ డివిజన్లలో అత్యవసర పనుల సంగతేమిటని ప్రతిపక్ష కార్పొరేటర్లు ప్రశ్నిస్తున్నారు. డివిజన్ల నిధుల్లో కూడా..: డివిజన్లకు సాధారణంగా కేటాయించే నిధుల్లో కూడా ప్రతిపక్ష కార్పొరేటర్లకు కోత పెట్టారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లకు రూ.15-30 లక్షల వరకు కేటాయించినట్లు తెలిసింది. ప్రజాప్రతినిధులకు దగ్గరగా ఉండే కొందరు కార్పొరేటర్లకు రూ.కోటి పైనే నిధులు మంజూరు చేయడంపై విమర్శలొస్తున్నాయి. తొందరేమి లేదు.- గుండు సుధారాణి, మేయర్ గ్రేటర్ వరంగల్కాంగ్రెస్ కార్పొరేటర్ల డివిజన్లలో అత్యవసర పనుల కోసం రూ.5 లక్షలు కేటాయించాం. ప్రతిపక్ష కార్పొరేటర్ల డివిజన్లలో నేను, ఎమ్మెల్యేలు పర్యటించి, అవసరమైన పనులకు నిధులు ఇస్తాం. తొందరేమీ లేదు. అందరికీ ఇస్తాం.

# నన్ను ప్రయోగానికి తీసుకోండి..

నీలగిరి, ౼డిసెంబర్ 8

చికిత్సలేని జబ్బు కండరాల క్షీణత వ్యాధి. ఆ జబ్బు వచ్చిన వారికి ఒక్కో అవయవం పనిచేయకుండా ప్రాణాలను హరిస్తుంది. సహాయం లేకుండా కదల్లేని స్థితి వారిది. అనేక మంది వైద్యులు ఈ వ్యాధి గురించి పరిశోధన చేస్తున్నా .. ఇంకా వాటి ఫలితాలు అందలేదు. అందరిలాగే చలాకీగా ఉండే వారు జబ్బు వచ్చాక దశలవారీగా క్షీణిస్తూ ఎప్పుడు ప్రాణాలు పోతాయో తెలియని స్థితిలో కాలం వెళ్లదీస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న వారు 600 మందికి పైగా ఉన్నారనేది సమాచారం. అమ్మ లేకుంటే ఒక్కరోజు కూడా బతకలేను..జంపాల గోపాల్, నేరడ, చిట్యాల మండలంనేను ఇంటర్ వరకు చదువుకున్న. ఉద్యోగం కోసం ప్రయత్నించినా ఫలించకపోవడంతో కులవృత్తి క్షవరం చేసేవాడ్ని. కండరాల క్షీణత వ్యాధి రావడంతో గ్రామంలో ఉన్న ఇల్లు, భూమి అమ్మి రూ.13 లక్షలకు పైగా ఖర్చు చేసినా ఫలితంలేకపోయింది. ఉన్న ఆస్తులు పోవడంతో పాటు తండ్రి మరణించారు. దీంతో మా అమ్మ అంజమ్మ నన్ను నల్గొండలోని సాగర్‌రోడ్డులో బంధువుల ఇంటికి తీసుకెళ్లడంతో అక్కడే ఉంటున్నాం. మా ఇద్దరికి వచ్చే పింఛను తప్ప.. మరొక ఆదాయంలేదు. 70 ఏళ్ల వయస్సున్న మా అమ్మే నా బాగోగులు చూసుకుంటున్నారు. అమ్మ లేకపోతే ఒక్క రోజు కూడా బతకలేను. ప్రభుత్వ, ప్రైవేటు పరిశోధనా సంస్థలు తనపై ప్రయోగాలు చేసి ఈ జబ్బుకు చికిత్స కనుగొనడానికి సహకరిస్తా. ఈ బాధ భరించలేకపోతున్నా.



# పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం : మంత్రి జూపల్లి కృష్ణారావు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 08: వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు.

నిజాంసాగర్ జాలాశయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కౌలాస్ కోటను సందర్శించిన మంత్రి జూపల్లి



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 08: అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన కౌలాస్ ఖిల్లాను పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలాస్ ఖిల్లా (కోట)ను ఎంఎల్ఏ తోట లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, తదితరులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం సందర్శించారు. కోటలోని ప్రాముఖ్యత కలిగిన ఆనవాళ్లపై మంత్రి ఆరా తీశారు. కోటను తిలకించేందుకు నిత్యం పర్యాటకులు వస్తుంటారని, సెలవు దినాల్లో పర్యాటలకు సంఖ్య రెట్టింపుగా ఉంటుందని, మూడు రాష్ట్రాల ( కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ ) సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఎంతో ప్రసిద్ధి చెందిన కౌలాస్ కోట ఇప్పటికీ చెక్కు చెదరలేదని, ఈ కోటను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి, నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు.

# బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా 4016 రూ.ల జీవన భృతి ఇవ్వాలి : బిఎల్ టీయూ




(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 08: కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఎల్ టీయూ, కార్యాలయంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట అధ్యక్షులు,యస్.సిద్దిరాములు,రాష్టఉపాధ్యక్షులు నాగారపు యెల్లయ్య,శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్ టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు, యస్, అనూసుయ, జిల్లా అధ్యక్షురాలు, టీ,వెంకట్ లక్ష్మి, తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికుల కు ప్యాకర్లు, బట్టి, చటన్,టేకేదార్లకు,2014,ఫిబ్రవరి 28,న కటాఫ్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,జీవన భృతి ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ, డిసెంబరు 11న బుధవారం కామారెడ్డి సిఎస్ఐ,చర్చి నుండి, కామారెడ్డి కలెక్టరు కార్యాలయం వరకు బారీ ర్యాలి, కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా ఉంటుంది, దీనికి కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల అన్ని బీడీ కంపెనీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండు ఎన్నికలలో బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ ఎలాంటి షరతులు లేకుండా 2016,రూ,జీవన భృతి నుండి 4016,రూ,వరకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం బీడీ కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడిచినా నేటికి బీడీ కార్మికుల కు ఇచ్చిన హామీ అమలు చేయలేదు, డిసెంబరు 9 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బీడీ కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించి , అందరికీ జీవన భృతి ఇవ్వాలని లేనిచో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ జిల్లా నాయకురాలు, కే.గంగ మణి, గంగాధర్, శ్రామిక శక్తి తెలంగాణ బీడీ కార్మిక సంఘం, కళావతి తదితరులు పాల్గొన్నారు,

# గొర్ల కాపరి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి : జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ



కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 8(భారత శక్తి):తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామానికి చెందిన తమ్మనబోయిన కనకయ్య అనే గొర్ల కాపరిని ఆటో ఢీ కొట్టడంతో చికిత్స పొందుతూ మరణించాడని ఆయన కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం నుండి ఇవ్వాలని గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కనుకయ్య మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం సురేష్ మాట్లాడుతూ గొర్ల కాపరులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని జాతి సంపదను పెంచే గొర్లకాపరుల జీవితాలకు భరోసా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గొర్రెల కాపరులకు 10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొద్దంతా గొర్లు కాసీ మందను ఆరుబయట దొడ్డి వద్ద వదిలి ఇంటికి వస్తుండగా రోడ్డుపై ఆటో అతివేగంగా ఢీకొట్టడంతో కనుకయ్యకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన నుస్తులాపూర్ గ్రామానికి చెందిన వారు 108 ద్వారా ప్రభుత్వం ఆసుపత్రి కి తరలించారని, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించారని తెలిపారు. ప్రభుత్వం గొర్ల కాపరులకు షెడ్లు నిర్మించి ఉంటే నేడు కనకయ్యకు పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. సురేష్ వెంట తమ్మనబోయిన అయిలయ్య, కాల్వ నర్సయ్య, బోడ్డు అశోక్, తమ్మణవేణి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ అన్ని కులాలకు వర్తింపచేయాలి

## పోలాడి రామారావు డిమాండ్



కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 08(భారత శక్తి):వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ షాద్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అమర్యాదకర వ్యాఖ్యలను రైతు, ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు ఆయన స్థాయికి తగిన విధంగా లేవని , బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటం సరైందికాదన్నారు. తమ పార్టీ శాసనసభ్యుని అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యలు ఓసీల మనోభావాల దెబ్బతీశాయని, ఆయన వ్యాఖ్యలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పై రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశామని తెలిపారు. కులం పేరుతో దూషిస్తే ఎస్సీ, ఎస్టీ వర్గీయులకు వర్తింపజేసే అట్రాసిటీ చట్టాన్ని, ఇతర అన్ని కులాలకు వర్తింపజేసి సామాజిక సమన్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కొత్తకొండ రవీందర్రావు, పెండ్యాల రాంరెడ్డి, తీగల లక్ష్మణరావు, అండెం రమణారెడ్డి, జిల్లాల అంజయ్య, శ్రీరాంభట్ల దీపక్ బాబు, జనగామ చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో సిద్ధార్థ విద్యార్థులు

## అభినందించిన చైర్మన్ శ్రీపాల్ రెడ్డి



కరీంనగర్ ప్రతినిధి డిసెంబర్ 8(భారత శక్తి):ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రతిష్టాత్మకంగా మహారాష్ట్రలోని పూణే పట్టణములో ఛత్రపతి స్పోర్ట్స్ స్టేడియంలో గత నెల 28 నుండి ఈ నెల 1వరకు నిర్వహించిన 27వ జాతీయస్థాయి కరాటే పోటీలలో సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చడం అభినందనీయమని ఛైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా నగరంలోనీ మంకమ్మతోటలోని సిద్ధార్థలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల విభాగంలో పి. రుద్వి మెరున్ బెల్టు, కుముటి సిల్వర్ మెడల్, జి సాకేత్ 11 సంవత్సరాల విభాగంలో బ్రౌన్ బెల్టు, కుముటి లో బ్రాంజ్ మెడల్, కె. తేజాస్ రెడ్డి సాధించారని చెప్పారు. జాతీయ స్థాయిలో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలకు గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడాది కాంగ్రెస్ పాలనలో మార్పు రాలే..బతుకులు మారలే..!

## దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై నిలదీస్తాం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 8(భారత శక్తి):తెలంగాణ రాష్ట్రంలో మారింది పాలకులేనని, గత బిఆర్ఎస్ అడుగుజాడల్లో కాంగ్రెస్ నడుస్తుందని , పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దొందు దొందేనని, ఏడాది పాలనలో మార్పు రాలేదని, ప్రజల బతుకులు మారలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో హామీలతో ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ శాతవాహన యూనివర్సిటీ నుండి టవర్ సర్కిల్ వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారం కోసం అడ్డగోలు హామీలు, గ్యారంటీలను ఇచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రజల తరఫున బిజెపి పోరుబాట చేపట్టిందనీ స్పష్టం చేశారు.. కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లదీసింది తప్ప ఏ ఒక్క వర్గానికి మేలు చేయలేకపోయిందనీ ఆరోపించారు. ఆడబిడ్డలకు ప్రతినెల ఇస్తామన్న రూ.2500 ను అటకెక్కించారని , రూ.500 సిలిండర్ రాయితీ కార్యక్రమం అరకోరగానే కొనసాగించిందనీ, పేదలకు సొంతిల్లు కలగానే మిగిలిపోయిందని, ఒక డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల సహాయం అందించలేదని విమర్శించారు. యువ వికాసం పథకం ద్వారా అందిస్తామన్న ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఉత్తిత్తి హామీలుగా ఆరోపించారు. జూట మాటలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందనీ, మోసం చేయడం కాంగ్రెస్ నైజం అని, అందుకే మోసాలను నిలదీయడానికి బిజెపి పోరాటం చేస్తుందనీ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, నాయకులు కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు , కోలగని శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, ఎండి ముజీబ్, వాసాల రమేష్, కన్నబోయిన ఓదెలు, కంచె శేఖర్, కడార్ల రతన్, అవదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, పురం హరి, తనకు సాయి, వంగల పవన్, బండ రమణ, నాగసముద్రం ప్రవీణ్, కొలగని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, రాజు , జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, రాజు, లడ్డు ముందడ, మాసం గణేష్, శివానందం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ప్రాజెక్ట్ లో రాణించాలి:జిల్లా సైన్స్ అధికారి మధు



మంచిర్యాల, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 8:నేషనల్ స్పేస్ సొసైటీ, అమెరికాకు చెందిన నాసా అనుబంధంతో ప్రతి సంవత్సరం అంతరిక్షం పై ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైన్స్ ప్రాజెక్ట్ లో శ్రీ చైతన్య విద్యార్థులు రాణించాలని జిల్లా సైన్స్ అధికారి మధు ఆకాంక్షించారు. జిల్లాలోని మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టు సంబంధించిన నిర్వాహకులు పంపిన కిట్లను ఆయన విద్యార్థులకు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేషనల్ స్పేస్ సొసైటీ, అమెరికాకు చెందిన నాసా అనుబంధంతో ప్రతి సంవత్సరం అంతరిక్షంపై ప్రపంచవ్యాప్తంగా సైన్స్ ప్రాజెక్టులను ఆహ్వానిస్తారని, ఇందులో భాగంగా పాఠశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు మూడు ప్రాజెక్టుల సిద్ధం చేశారని తెలిపారు. భూమిపై ఉనికి లేనప్పుడు అంతరిక్షంలో ఎలా జీవించాలనే అంశంపై విద్యార్థులు ప్రాజెక్టును సిద్ధం చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులు సిద్ధం చేసిన విద్యార్థులను తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జోన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్, తెలంగాణ అకాడమిక్స్ హెడ్ జయరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆయుబ్, మంచిర్యాల జోన్ కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ ప్రియాంక, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒరుపైనా, వర్షమైనా జెట్టీలే దిక్కు..

చర్ల, డిసెంబర్ 8

: ఏజెన్సీ గూడేలకు ప్రాథమిక వైద్యం నేటికీ దూరంగానే ఉంటోంది. స్వాతంత్ర్య వజ్రోత్సవాలను వైభవంగా జరుపుకున్నా.. ఆదివాసీలకు ప్రాథమిక వైద్యం ఇంకా అందని ద్రాక్షనేగా మిగులుతోంది. ఈ చిత్రాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. నగరీకరణలు, నాగరిక సమాజాలు విస్తరిస్తున్న వేళ ఆదివాసీ అతివలు అమ్మతనాన్ని ఆస్వాదించేందుకు అనంత కష్టాలు పడాల్సి వస్తోంది.



ముఖ్యంగా జన్మనిచ్చేందుకు వారు మరో జన్మనెత్తాల్సినంత దయనీయం. ఒరుపైనా, వర్షమైనా వారికి జెట్టీలే దిక్కవుతున్నాయి. పురిటినొప్పుల వేళ వారు ప్రాథమిక వైద్యం పొందాలన్నా కిలోమీటర్ల మేర నడవాల్సిన దుస్థితి. భుజాలు మార్చుకుంటూ యువకులు పరుగులు పెట్టాల్సి దయనీయ స్థితి.

భద్రాద్రి జిల్లా ఏజెన్సీ మండలమైన చర్లలోని బట్టిగూడెం గ్రామానికి చెందిన రవ్వ సుబ్బమ్మ, రవ్వ దేవిలకు సోమవారం పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి. అందుబాటులో వైద్యశాల లేదు. సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వారిని తరలించేందుకు ఆదివాసీ యువకులు అనేక పాట్లు పడ్డారు. ఇద్దరినీ వేర్వేరు జెట్టీలపై మోసుకుంటూ మూడు కిలోమీటర్ల మేర నడిచి వచ్చారు.

అటవీ మార్గం ద్వారా ప్రయాణించి రోడ్డు పాయింట్ ఉన్న తిప్పాపురం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి అంబులెన్స్ ద్వారా సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు.

# భద్రాద్రి రామాలయం పేరుతో విరాళాల సేకరణ

బూర్గంపహాడ్(భద్రాచలం), ౽ డిసెంబర్ 8

: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పేరుతో యూఎస్ఏకు చెందిన ఆలయ నిర్వాహకులు విరాళాలు సేకరిస్తున్నట్లు గుర్తించామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి(ఈవో) రమాదేవి తెలిపారు. ఆదివారం ఆలయంలోని చిత్రకూట మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ వివరాలను ఆమె వివరించారు.



భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ పేరుతో ఆలయానికి విరాళాలు సేకరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, శ్రీరామ టెంపుల్ పేరుతో కోట్లాది రూపాయలు యూఎస్ఏ ఆలయ నిర్వాహకులు వసూలు చేశారన్నారు. ఖగోళయాత్రలో భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ పేరుతో భద్రాచలంలోని ఆర్యవైశ్య సత్రంలో సీతారాముల కల్యాణం చేసేందుకు యూఎస్ఏ అర్చకులు సిద్ధం చేసుకున్నారని తెలిపారు. భద్రాద్రి పేరుతో ఎవరైనా విరాళాలు సేకరించినా, భద్రాద్రి ఆలయ పేరును వాడినా వారిపై దేవాదాయశాఖ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ పేరుతో లెటర్ప్యాడ్ను టైప్ చేయించి ఖగోళయాత్ర కోసమని ఈ విరాళాల సేకరణకు యూఎస్ఏ ఆలయ అర్చకులు పాల్పడుతున్నారని ఈవో వెల్లడించారు. విరాళాలు సేకరిస్తున్న విషయాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఏఈవో భవానీ రామకృష్ణ, ఆలయ ఈఈ రవీందర్రాజు, ఆలయ అర్చకులు రామస్వరూప్, అమరవాది విజయరాఘవన్, గోపి, కిరణ్కుమార్, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా పాల్గొన్నారు.

# వణికిస్తున్న విష జ్వరాలు

కోదాడ, డిసెంబర్ 8 : కోదాడ నియోజకవర్గం మూడు నెలల నుంచి వైరల్ ఫీవర్స్తో విలవిల్లాడుతున్నది. డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వంటి జ్వరాలతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతి ఇంట్లో ఒకరో, ఇద్దరు జ్వర పీడితులు ఉంటున్నారు. దీనికితోడు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇండ్లలోకి నీరు చేరడంతోపాటు వీధులన్నీ బురదమయమై పారిశుధ్యం అధ్వానంగా తయారైంది.

దాంతో ఈ వ్యాధులు మరింతగా విజృంభిస్తున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో డెంగ్యూతో నలుగురు చనిపోయినట్లు అధికారిక లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. వైద్యాధికారులు గ్రామాలను సందర్శించి వెళ్తున్నారే గానీ.. వైద్య సేవలు మాత్రం ఆ స్థాయిలో అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోదాడలో 30 పడకలు, నడిగూడెంలో 10 పడకల దవాఖానలో పూర్తిస్థాయిలో వైద్యులు లేక రోగులకు సరైన సేవలు అందడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ఇదే దుస్థితి నెలకొంది.

# నాడు అనుమతులు నేడు నోటీసులా?

చెన్నూర్, డిసెంబర్ 8

: కొన్నేళ్లక్రితం చెన్నూర్ పట్టణంలోని సర్వే నంబర్ 840లోని ప్రభుత్వ భూమి(బిల్లాదాఖల్)ని ప్లాట్లు చేసి అమ్మకానికి పెట్టగా, సమీప గ్రామాల ప్రజలు కొనుగోలు చేశారు. అందులో షెడ్లు (ఇండ్లు) సైతం నిర్మించుకున్నారు. చెన్నూర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పు డు షెడ్లు నిర్మించుకున్నవారికి అనుమతులు, ఇంటి





నంబర్లను సైతం ఇచ్చారు. తర్వాత చెన్నూర్ మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత కూడా షెడ్లు కట్టుకున్న వారికి కూడా మున్సిపాలిటీ అధికారులు అనుమతులతో పాటు ఇంటి నంబర్లు ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రభుత్వ భూమిలో షెడ్లు (ఇండ్లను) నిర్మించుకున్నారని, గతంలోని దస్తావేజులు మూడు రోజుల్లో సమర్పించాలని మున్సిపాలిటీ వారు నోటీసులు జారీ చేశారు. ఇట్టి నోటీసులను సర్వే నంబర్ 840లో నిర్మించుకున్న ప్రతి ఇంటికీ అంటించగా, యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో దరఖాస్తు చేసుకుంటే అనుమతులతో పాటు ఇంటి నంబర్లు కూడా ఇచ్చారని, ఈ వివరాలు మున్సిపాలిటీ ఆన్లైన్లో కూడా ఉన్నాయని వారు చెబుతున్నారు.

ఇది ప్రభుత్వ స్థలమైతే అప్పట్లో అధికారులు తమకు అన్ని రకాల అనుమతులు, ఇంటి నంబర్లు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నిస్తున్నారు. అప్పట్లో అన్ని రకాల దస్తావేజులు సమర్పించిన తర్వాతే తమకు ఇంటి నంబర్లు ఇచ్చారని, ప్రస్తుతం మరోసారి దస్తావేజులు సమర్పించమని నోటీసులు ఎందుకు ఇచ్చారో అంతుపట్టడం లేదని వారు పేర్కొంటున్నారు. అప్పట్లో తాము సమర్పించిన దస్తావేజులు ఏమయ్యాయని, ఇలా ఎన్నిసార్లు అడుగుతారని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మారినప్పుడల్లా దస్తావేజులు అడుగుతారా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదట్లోనే ఈ అక్రమ నిర్మాణాలకు రెవెన్యూ అధికారులు, అప్పటి గ్రామ పంచాయతీ సిబ్బంది, తర్వాత మున్సిపాలిటీ అధికారులు అడ్డుకోవాల్సి ఉండేది. కానీ, వారు మిన్నకుండి పోవడంతో ఈ ప్రభుత్వ భూములను బ్రోకర్ల ద్వారా కొనుగోలు చేసి.. వారి ఆర్థిక స్థోమతను బట్టి భవనాలు, షెడ్లు నిర్మించుకున్నారు. అప్పట్లోనే అధికారులు అడ్డుకుంటే తాము ఇంటి స్థలాలను కొనుక్కునే వారమే కాదని వారు చెబుతున్నారు.

అధికారుల తీరుతో అన్యాక్రాంతం

అప్పట్లో అధికారులు వ్యవహరించిన తీరుతోనే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్లుగా చెన్నూర్ పట్టణ శివారులోని వందలాది ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ భూములని, ఇందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని ఇటు రెవెన్యూ అధికారులు, అప్పటి గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆపై మున్సిపాలిటీ అధికారులకు తెలిసినప్పటికీ చూసీచూడనట్లు వ్యవహరించారు. అంతేగాకుండా అప్పటి అధికారులు అందిన కాడికి దండుకొని అక్రమ నిర్మాణాలకు అనుమతులతో పాటు ఇంటి నంబర్లు కేటాయించి, ఆన్లైన్ రికార్డుల్లో పొందుపర్చినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ప్రభుత్వ నిర్మాణాల కోసం అవసరమైన భూమి లేకపోవడంతో అధికారులు ఆ భూమిని తీసుకునేందుకు వారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు అర్థమవుతున్నది. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇస్తూనే, అప్పట్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు, ఇంటి నంబర్లు ఎలా కేటాయించారు అనే విషయాలపై విచారణ జరిపి, అందుకు బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇండ్లకు నోటీసులు జారీ చేసే విషయమై వివరణ కోరేందుకు మున్సిపాలిటీ కమిషనర్ గంగాధర్ను ప్రయత్నించగా అందుబాటులో లేరు.

# అల్పాహారంలో లక్కపురుగులు

జగిత్యాల, ౽ డిసెంబర్ 8

రోగులకు అల్పాహారం కింద అందించిన అటుకుల్లో లక్క పురుగులు రావడం కలకలం జగిత్యాల ఎంసీహెచ్లో రేపింది. రోగులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో ఇన్పేషంట్లు, వారి సహాయకులకు రోజూ పాలు, బ్రెడ్,



అల్పాహారంతోపాటు మధ్యాహ్నం భోజనం అందిస్తారు. అయితే సోమవారం ఉదయం లక్క పురుగులున్న అటుకులు పెట్టడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మరీ ఇంత అధ్వానమా..? ఇదేట్లా..? తింటం' అని మండిపడ్డారు. నాలుగు రోజులుగా నాసిరకం అల్పాహారం, ఉడికీ ఉడకని అన్నం అందిస్తున్నారని, తినలేకపోతున్నామని, ఒక వేళ తింటే వాంతులు, విరేచనాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నాణ్యమైన అల్పాహారం, అన్నం అందించాలని ఇటీవల దవాఖాన సూపరింటెండెంట్కు ఫిర్యాదు చేసినా, సదరు కాంట్రాక్టరు పట్టించుకోవడం లేదని వాపోయారు. పైగా సోమవారం పురుగుల టిఫిన్ పెట్టాడని, రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని..? మీడియాకు సమాచారం అందించారు. ఈ విషయమై సదరు కాంట్రాక్టరుకు 'నమస్తే తెలంగాణ' ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

ఇంత అధ్వానమా.. ఎలా తింటం?

ఆరోగ్యం బాగాలేకపోతే నాలుగు రోజుల కింద ఎంసీహెచ్కు వచ్చిన. ఇక్కడ పెట్టే అల్పాహారం, అన్నం మంచిగ ఉంటలేదు. ఈ రోజు పొద్దున పెట్టిన అటుకులు తినరాకుండా ఉన్నాయి. లక్క పురుగులు పారుతున్నాయి. మరీ ఇంత అధ్వానమా..? పాణం బాగ లేక దవాఖానకు వత్తే మళ్లీ పాణం తీసే పనులు చేస్తున్నరు.

పురుగుల అల్పాహారం పెట్టిన్రు

మా పాపకు జ్వరం వచ్చింది. వారం రోజుల కింద జగిత్యాల దవాఖానకు వచ్చినం. ఇప్పటికీ జ్వరం తగ్గలేదు. ఇక్కడ రోగులకు అందించే అల్పాహారం, భోజనం మంచిగ ఉంటలేదు. ఇయ్యాళ ఉదయం పెట్టిన అటుకుల్లో లక్క పురుగులున్నయి. ఎట్ల తింటం. ఇదేందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకుంటలేరు.

# వంటోళ్ల తంటాలు

కొత్తగూడెం డిసెంబర్ 8

: సర్కారు పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టే కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోంది. రెక్కాడితే గానీ డొక్కాడని కార్మికులకు నెలనెలా వేతనాలు వస్తేనే సరిపోయేది అంతంతమాత్రం. కానీ.. మూడునెలల నుంచి బిల్లులు రాకపోవడంతో వంట కోసం మళ్లీ అప్పు చేస్తున్నారు. తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనుంచి విద్యార్థులకు గుడ్లు ఇచ్చేది లేదని తెగేసి చెబుతున్నారు.

ఒక్క గుడ్డుకు ప్రభుత్వం ఇచ్చేది రూ.5 అయితే.. బయట రూ.7.50 చొప్పున కొనుగోలు చేయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ఆడబిడ్డలపై కొత్త సర్కారు చూపించే ప్రేమ ఇదేనా?' అంటూ వారు వాపోతున్నారు. కాగా, ప్రస్తుతం మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు రూ.కోటికి పైగా పెండింగ్లో ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. తాము అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం ఇస్తామన్న హామీని కాంగ్రెస్ అటకెక్కించిందని, అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు కూడా పరిష్కరించడం లేదని పలువురు వంట కార్మికులు ఆరోపిస్తున్నారు.

రూ. కోటికి పైగా బకాయిలు

జిల్లాలోని 2,150 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతోంది. అంతేగాక గత కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థుల కోసం సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టి సమర్థవంతంగా నిర్వహించగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానిని విస్మరించింది. తాము అప్పు చేసి మధ్యాహ్న భోజనం వండిపెట్టినప్పటికీ వంటలకయ్యే సరుకులకు బిల్లులు కూడా ఇవ్వకపోవడం ఏమిటని పలువురు కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

పాత కొత్తగూడెం హైస్కూల్లో వంట చేస్తున్న ఈమె పేరు ఆవాల శ్రావణి. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వేతనంతోపాటు బిల్లులు కూడా సకాలంలో వచ్చేవి. దీంతో జీవనం సాఫీగా సాగిపోయింది. కానీ కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేతనాలు, బిల్లులు సక్రమంగా రావడం లేదు. వంట కోసం తెచ్చిన అప్పు పెరిగిపోయింది.

దీంతో గత్యంతరం లేక మెడలోని బంగారు పుస్తెల తాడును తాకట్టు పెట్టి అప్పు తీర్చింది. పిల్లలకు మధ్యాహ్న భోజనం వండి పెట్టే తమ కష్టాన్ని గుర్తించని కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తోంది. వేతనాలు, బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడంతో కుటుంబాలు ఆగమయ్యే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఇది శ్రావణి ఒక్కరి సమస్య కాదు. భద్రాద్రి జిల్లావ్యాప్తంగా 2,150 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న 1,107 మంది కార్మికులది.

ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేయాలి

పాఠశాలల్లో పిల్లలకు ఇచ్చే కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి. బయటి మార్కెట్లో ఒక్క కోడిగుడ్డు ధర రూ.7.50 ఉంటే.. ప్రభుత్వం కేవలం రూ.5 మాత్రమే చెల్లిస్తోంది. దీంతో మాపై అదనపు భారం పడుతున్నది. మేము కొనుగోలు చేసిన వాటికి బిల్లులు ఇవ్వకపోగా.. అదనపు ధరలు కూడా భరించాల్సి వస్తోంది.

# సాగులో సరికొత్త విధానాలు: కలెక్టర్ జితేశ్

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 8

వ్యవసాయ రంగాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సరికొత్త విధానాలను తెస్తున్నదని భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సోమవారం ఏర్పాటు చేసిన రెండు రోజుల అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ను



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఎకరం, రెండు, మూడు ఎకరాలతోపాటు సెంటు భూమి ఉన్న రైతులు సైతం రూ.లక్ష వరకు ఆదాయం పొందడం ఎలా అనే అంశంపై ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

అగ్రికల్చర్, హార్టికల్చర్, డీఆర్డీఏ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లు ఎంతో ఆకర్షణగా నిలిచాయని అన్నారు. హైదరాబాద్, ఢిల్లీ లాంటి మహా నగరాల్లో ఇంతకుముందు స్టాళ్లను ఏర్పాటు చేసేవారని, జిల్లా రైతుల కోసం కొత్తగూడెంలో తొలిసారి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు.

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కలెక్టర్ ప్రత్యేక చొరవతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కోసం జిల్లా రైతులకు కావాల్సిన అన్ని వనరులను చేకూరుస్తున్నారని అన్నారు. ఎస్పీ రోహిత్రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సాగర్ తొణికిసలాడుతున్నా సాగునీటి జాడేది?

తిప్పర్తి, ౽ డిసెంబర్ 8: నాగార్జునసాగర్ నిండుకండలా తొణికిసలాడుతున్నా ఏఎమ్మార్పీ పరిధిలోని రైతులకు సాగు నీరు అందడం లేదు. అధికారుల నిర్వహణ లోపం డీ-40 కాల్వ ఆయకట్టు రైతులకు శాపంగా మారింది. మొదట కాల్వకు నీళ్లు ఇచ్చినా గండ్లు, ఏపుగా పెరిగిన కంపచెట్ల కారణంగా పంటలకు సాగు నీరు అంద లేదు. గండ్లు పూడ్చేందుకు వారం కింద నీటి విడుదల ఆపేసిన అధికారులు, ఆ తర్వాత పుట్టంగండి వద్ద మోటార్ రిపేర్ అయ్యిందని తిరిగి పునరుద్ధరించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దాంతో ఐదు మండలాల రైతులు అవస్థలు పడుతున్నారు.

డీ-40 కాల్వ కింద మొత్తం 27,100 ఎకరాల ఆయకట్టుకుగానూ కుడివైపు తొమ్మిది, ఎడమ వైపు పది సబ్ కెనాల్స్ ఉన్నాయి. ఇది కట్టంగూర్ మండలం బొల్లెపల్లి నుంచి మాడ్గులపల్లి మండలం సీత్యాతండా వరకు 22.8 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. ఈ కాల్వల ద్వారా కట్టంగూరు, తిప్పర్తి మండలంతోపాటు మాడుగులపల్లి, వేములపల్లి మండలాల రైతులు తమ పొలాలు సాగు చేసుకుంటున్నారు. ప్రారంభంలో రైతులు పెట్టే అక్రమ గండ్ల కారణంగా చివరనున్న రైతులకు సాగు నీరు అందలేదు. మరోవపు కాల్వలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో కంప చెట్లు కాల్వ నిండిపోయాయి. దాంతో కాల్వ పొంగి తరుచూ గండ్లు పడడం జరిగింది. ఇటీవల తిప్పర్తి మండలంలోని ఇండ్లూరు-వెంకటాద్రి పాలెం వద్ద ఈ కాల్వకు గండి పడటంతో సమీప రైతుల పంటలు మునిగాయి. దీన్ని పూడ్చడానికి అదికారులు నానా యాతన పడాల్సి వచ్చింది. డీ 40 కాల్వకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిప్పర్తి మండలంలోని పలు గ్రామాల రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. వానకాలం సీజన్ ముగిసే దశకు వచ్చినా నేటికీ కాల్వకు నీరు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి స్పందించి వెంటనే నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు.

వారబందీగా నీళ్లు వదులుతున్నాం

మోటర్లు రిపేరు వల్ల ప్రారంభంలో నీళ్లు రాలేదు. మోటర్ రిపేరు అయిన తర్వాత పూర్తిగా నీళ్లు వస్తున్నాయ్. ఏఎమ్మార్పీకి వారంబందీ పద్ధతితో నీళ్లు వదులుతున్నాం. ప్రస్తుతం సగం వరకే నీళ్లిచ్చాం. మరో దశలో కాల్వ చివరి వరకు నీళ్లు ఇస్తాం. అక్కడక్కడ రైతులు పెట్టిన అక్రమ గండ్లను గుర్తించి తొలగించాం. సిబ్బందితో ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయిస్తున్నాం. రైతులకు ఇబ్బంది లేకుండా కింది వరకు సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

నాకు మూడెకరాల భూమి ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాల్వ మంచిగ పారింది. నా చెల్క మొత్తం అచ్చుగట్టిన. ఎనిమిదేండ్లు వడ్లు పండినయి. ఈ ఏడు మొన్న యాసంగిలో కాల్వ రాక బోరు కూడా పొయ్యలేదు. ఇప్పుడు సాగర్లో నీళ్లు ఉన్నా ఇవ్వడం లేదు. అప్పడప్పుడు గిన్ని గిన్ని వస్తే కనీసం తూకం మడి కూడా పారుతలేదు. కాల్వ వస్తుందని ఇంకో మడి దున్నితే అప్పుడే కాల్వ పోయింది. మళ్లీ ఎప్పుడొస్తుందో ఏమో. నిన్నమొన్న వర్షాలొచ్చి కొంత మేలు అయ్యింది. తొందరగా కాల్వకు నీళ్లిచ్చి ఆదుకోవాలి.

నాకు 10ఎకరాల భూమి ఉంది. కాల్వకు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నాం. ఉన్న బో ర్లు సరిగా పోయక మూడు ఎకరాలే నాటు పెట్టిన. అది కూడా కొసెల్తదో లేదో అన్నట్టుంది. చాలామంది రైతులు భూములు పడావు బెట్టుకుండ్రు. నీళ్ల కోసం గతంలో ఇంతగానం ఇబ్బంది పడలేదు. ముందున్న రైతులు కొందరు కాల్వకు గండికొట్టి గూనలు వేసుకుండ్రు. అధికారులు వాటిని తీయించాలి.

## 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలి

రామన్నపేట, డిసెంబర్ 8

: రామన్నపేటలో 100పడకల ఆసుపత్రి నిర్మించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. ఈ మేరకు మంత్రి దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో ఎమ్మెల్యే వీరేశం కలిశారు. ఈ సందర్భంగా రామన్నపేట ఏరియా ఆసుపత్రిని 100 పడకలకు పెంచాలని, వైద్యులను నియమించాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి, వెంటనే వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి, అందుకు అవసరమైన నివేదిక అందజేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసిందే తప్ప నిధులు మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోందన్నారు. ఆయన వెంట రామన్నపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్‌రాజిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రెహాన్, ఎండీ అక్రమ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇంటింటికీ సోలార్ విద్యుత్ అందిస్తాం

దండేపల్లి, డిసెంబర్ 8

: పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఇంటింటికీ సోలార్ విద్యుత్ సరఫరా చేస్తామని కలెక్టర్ కుమార్‌దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. వెల్గనూర్‌లో సౌర విద్యుత్ ఉత్పత్తి పైలట్ ప్రాజెక్టు రూపకల్పన కార్యక్రమానికి హాజరయ్యారు.



కలెక్టర్ మాట్లాడుతూ వెల్గనూర్ గ్రామంలో సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి రూ.30 కోట్లు కేటాయించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మూడు అదనపు గదులు, వంట, భోజనశాలలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించి వ్యవసాయ మోటార్లు, నివాస ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ కోట్నాక తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, ఎస్ఈ శ్రావణ్‌కుమార్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, మాజీ సర్పంచ్ శంకరయ్య, తదితరులు ఉన్నారు.

## మూగ వేదన

కుమ్రం భీం ఆసిఫాబాద్, డిసెంబర్ 8

: జిల్లా నుంచి పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. కొందరు దళారులు జిల్లాలోని సంతల్లో పశువులను కొనుగోలు చేసి నిబంధనలకు విరుద్ధంగా హైదరాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకోవడం పరిపాటిగా మారింది. కొందరైతే అడవుల్లో మేతకు వెళ్లిన పశువులను దొంగతనంగా తీసుకొచ్చి వాహనాల ద్వారా సరిహద్దులు దాటిస్తున్నారు. ఇక వాహనాల్లో కిక్కిరిసి ఎక్కించడం వల్ల ఊపిరాడక పశువులు మృత్యువాత పడుతున్నాయి.

మహారాష్ట్ర-సిర్పూర్-టీ అంతర్రాష్ట్ర రహదారి మీదుగా సిర్పూర్-టీ, కౌటాల, గూడెం, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, కడంబా, కాగజ్‌నగర్ క్రాస్‌రోడ్డు మీదుగా, వాంకిడి నుంచి ఆసిఫాబాద్ మీదుగా హైదరాబాద్.. కరీంనగర్ తదితర పట్టణాలకు పశువులను కంటెయినర్లలో తరలిస్తున్నారు. జిల్లాలోని వాంకిడి, కౌటాల, జైనూర్, సిర్పూర్ మండలాల్లోని పశువుల సంతల్లో, మహారాష్ట్రలోని గోయగాంలోని వారసంతలో దళారులు పశువులను కొనుగోలు చేసి రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. సిర్పూర్-టీ నుంచి కాగజ్‌నరగ్ వరకు, రెబ్బెన నుంచి మంచిర్యాల జిల్లా దాటేవరకు ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని దందా సాగిస్తున్నారు. తరలింపు సమయంలో పోలీసులు తనిఖీల విషయాన్ని ఏజెంట్లు దళారులకు అందిస్తుంటారు. దొంగదారుల్లో పశువులను పట్టణాలకు తరలిస్తుంటారు. జిల్లాలో రెండు మూడు రోజులకో చోట ఈ ఘటన వెలుగుచూస్తున్నది. అధికారులను మచ్చిక చేసుకొని పశువులను అక్రమ రవాణా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

తీరుమార్చిన స్మగ్లరు..

గతంలో వ్యాన్లు, ట్రక్కులు, లారీల్లో పశువులను అక్రమంగా తరలించిన స్మగ్లరు ఇప్పుడు కంటెయినర్లు వాడుతున్నారు. పరిమితికి మించి కంటెయినర్లలో కిక్కిరిసి ఎక్కించడం వల్ల మూగ జీవాలు ఊపిరాడక మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల రెబ్బెనలో పట్టుబడ్డ కంటెయినర్‌లో 24 పశువులను ఎక్కించగా, అందులో 9 మృత్యువాత పడ్డాయి.

రెబ్బెనలోని ఏవో బ్రిడ్డి సమీపంలోని అడవిలో చనిపోయిన పశువులను పడేసేందుకు కంటెయినర్‌ని ఆపగా, అదే సమయంలో అక్కడికి వెళ్లిన పోలీసులు గమనించి వాహనాన్ని పట్టుకున్నారు. కంటెయినర్లలో ఎంత క్రూరంగా జీవాలను తరలిస్తున్నారనేదానికి ఈ ఘటనే నిదర్శనం. గత నెల 27న వాంకిడి టోల్ ప్లాజా వద్ద పోలీసుల తనిఖీల్లో పశువులను తరలిస్తున్న కంటెయినర్‌ని పోలీసులు పట్టుకున్నారు.

# వేవ్స్ కంటెంట్ సృష్టికర్తలకు అవకాశాన్ని నిరూపించింది: శ్రీ రాజిందర్ చౌదరి, ఏడిజి

## సరిహద్దు సవాళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు: జలంధర్, బీఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయం పంజాబ్ సరిహద్దు, ఐజి, అతుల్ ఫల్జేలే





న్యూఢిల్లీ ప్రతినిధి, భారత శక్తి , డిసెంబర్ 08:విజయవాడ (ఆంధ్రప్రదేశ్) పత్రికా సమాచార కార్యాలయం అదనపు డైరెక్టర్ జనరల్ (ప్రాంతీయం) శ్రీ రాజిందర్ చౌదరి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ నుంచి విలేకరలు బృందం "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమం కింద జలంధర్‌ని సందర్శించింది.జలంధర్‌లోని జలంధర్ ఎన్ఐటి మరియు పంజాబ్ సరిహద్దు యొక్క బీఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయాన్ని విలేకరులు సందర్శించారు.ఒక చర్చా సమావేశంలో, జలంధర్‌కి చెందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) రిజిస్ట్రార్ ప్రొఫెసర్. అజయ్ బన్సల్ రీజనల్ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి ఎన్ఐటికి ఎన్ఐటిజె యొక్క పురోగతిని మరియు దేశ ప్రగతికి విలువైన సహకారం గురించి వివరించారు. ప్రతి రాష్ట్రానికి దాని సొంత ప్రత్యేక రంగు ఉంటుందని, వివిధ రాష్ట్రాల సంస్కృతి మరియు అభివృద్ధిని సాధించడానికి ఇటువంటి మార్పిడి పర్యటనలు దోహదపడతాయని ఆయన అన్నారు.ప్రెజెంటేషన్‌లో, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ రామన్ బేడీ, జలంధర్ ఎన్ఐటిలో నడుస్తున్న జాతీయ విద్యా విధానం, వివిధ విద్యా కార్యక్రమాలు మరియు ప్రాజెక్టులను అమలు చేయడంలో ఎన్ఐటిజె సహకారం గురించి వివరించారు.యాదృచ్ఛికంగా, ఎన్ఐటిజె తమ సాంకేతిక విద్యార్థుల కోసం మేనేజ్‌మెంట్ డిగ్రీ ఎన్ఈపీ కింద ఐఐఎం విశాఖపట్నం, ఏపీతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.ఈ సందర్భంగా సందర్శనకు విచ్చేసిన విలేకరులు మరియు పరిశోధనా ప్రతిభావంతులను ఉద్దేశించి, పీఐబి విజయవాడ ఏడీజీ శ్రీ రాజిందర్ చౌదరి ఎన్ఐటిజె విద్యార్థులు మరియు పరిశోధకులకు వేవ్స్- 2025 పై ప్రెజెంటేషన్ అందించారు.ఏఐ ఆగమనం, అలాగే కోడింగ్ ఉద్యోగాలపై ప్రభావం చూపుతూ, యానిమేషన్ గేమింగ్, కామిక్స్, ఫిల్మ్, జెనరేటివ్ ఏఐ, బ్రాడ్‌కాస్టింగ్ వంటి ఇతర రంగాలలో 27 పోటీలు "క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ సీజన్ 1'లో పాల్గొనాలని శ్రీ చౌదరి వారికి సలహా ఇచ్చారు. 2025, ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు జరిగే వేవ్స్‌కి న్యూఢిల్లీలోని భారత్ మండపం వేదిక కానుంది.రోజువారీగా ఎదురయ్యే ఇంజినీరింగ్ సమస్యల ఫలితాల నాణ్యతను మెరుగుపరచగల సాంకేతికత మరియు ఏఐ ఆధారిత పరిష్కారాలతో బయటకు రావాలని శ్రీ రాజిందర్ చౌదరి విద్యార్థులకు సూచించారు. వ్యవసాయ రంగాన్ని స్మార్ట్ సాంకేతిక పరిష్కారాలతో ఆధునీకరించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు.పంజాబీ సంస్కృతిని ప్రదర్శించడంలో భాగంగా ఎన్ఐటిజె విద్యార్థులు చేసిన భాంగ్రా నృత్యం ప్రేక్షకులను విశేషంగా అలరించింది.

సందర్శన విలేకరులకు జలంధర్‌లోని పంజాబ్ సరిహద్దు ప్రధాన కార్యాలయంలో బీఎస్ఎఫ్ కార్యకలాపాలపై కూడా ప్రదర్శన ఇవ్వడం జరిగింది. 553 కి.మీ అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతాల్లో బీఎస్ఎఫ్ యొక్క వివిధ కార్యకలాపాల గురించి ఐపిఎస్, ఐజి డాక్టర్. అతుల్ ఫల్జేలే ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనేక సవాళ్లు ఉన్నప్పటికీ చొరబాట్లు మరియు డ్రగ్ మాఫియా నుంచి సరిహద్దులను బీఎస్ఎఫ్ విజయవంతంగా కాపాడుతోందని ఆయన అన్నారు. ఈ ఏడాది కాలంలో 265.55 కేజీల మాదకద్రవ్యాలు, 35 రకాల మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకోగా, 160 మంది భారతీయులు, 29 మంది పాకిస్థానీలు, 91 మంది ఇతర భారతీయ స్మగ్లర్లను అరెస్టు చేశామని, ముగ్గురు పాకిస్థానీ చొరబాటుదారులను నిర్వీర్యం చేశామని ఆయన చెప్పారు.మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న 261 డ్రోన్‌లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.సరిహద్దు గ్రామాలలో యువత పాల్గొనే వివిధ కార్యక్రమాలను కూడా శ్రీ అతుల్ వివరించారు. 2025, ఫిబ్రవరి 23న అమృత్‌సర్‌లో అట్టారీ బోర్డర్ మారథాన్ %-% 2025ను బీఎస్ఎఫ్ నిర్వహిస్తోందని, దీని కోసం రిజిస్ట్రేషన్లు సైతం మొదలయ్యాయని ఆయన చెప్పారు. విలేకరులతో జరిగిన సమావేశంలో బీఎస్ఎఫ్ సీనియర్ అధికారులు సైతం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జలంధర్ ఆకాశవాణి అసిస్టెంట్ డైరెక్టర్ (వార్తలు) రాజేష్ బాలి, అసిస్టెండ్ డైరెక్టర్ (సిబిసి, విజయవాడ) శ్రీ ఆర్ రమేష్ చంద్ర మరియు జలంధర్ మీడియా అండ్ కమ్యూనికేషన్ సమాచార కార్యాలయం ఆఫీసర్ డాక్టర్ విక్రమ్ సింగ్ కూడా పాల్గొన్నారు.

## రాష్ట్రం అమలు చేస్తున్న గృహ నిర్మాణం %డ% పట్టణ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి శ్రీ మనోహర్ లాల్ సమీక్ష

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 8:ఆంధ్రప్రదేశ్‌లోని గృహ నిర్మాణం %డ% పట్టణ పథకాల ప్రాజెక్టులపై కేంద్ర గృహనిర్మాణం %డ% పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ మనోహర్ లాల్ సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక %డ% పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పి నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ పార్థసారథితో కలిసి సమీక్షించారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఈ సమీక్ష జరిగింది.రాష్ట్రం అమలు చేస్తున్న గృహ నిర్మాణం %డ% పట్టణ రంగ ప్రాజెక్టల స్థితిగతులపై కేంద్ర మంత్రి ఆరా తీశారు. అమృత్, స్మార్ట్ సిటీ, పీఎంఏవై(యు), ఎన్‌యూఎల్ఎం, పీఎం స్వనిధి, ఎస్‌బీఎం %డ% మెట్రో రైల్ వంటి వివిధ కీలక ప్రాజెక్టుల్లో రాష్ట్రం సాధించిన ప్రగతిని రాష్ట్ర సీనియర్ అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు.ఎస్‌బీఎంలో పురోగతిపై చర్చ సందర్భంగా, శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రి సూచించారు. వ్యర్థాల నుండి శక్తి, వ్యర్థాలను కంపోస్ట్ వంటి వాటిని ఉపయోగించుకునే మార్గాలపైనా ఆయన చర్చించారు. పీఎంఏవై(యు)కి సంబంధించిన చర్చలో, పీఎంఏవై(యు)-1.0 కింద ఇప్పటికే మంజూరైన ఇళ్లను పూర్తి చేయాలని, లేఔట్లలో మౌలిక సదుపాయాల కల్పనను పూర్తి చేయాలని కూడా సూచించారు. ఈ పనులు పూర్తి చేసేందుకు రుణాల మంజూరు కోసం హడ్కోతో సంప్రదింపులు జరుపుతున్నట్లు రాష్ట్ర అధికారులు కేంద్ర మంత్రికి వెల్లడించారు.గృహ నిర్మాణం, పట్టణ, విద్యుత్ శాఖల్లో రాష్ట్ర ఆర్థిక అవసరాలకు సంబంధించి, వచ్చే బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ మనోహర్ లాల్ హామీ ఇచ్చారు.

## యువతిపై కత్తిదాడి ఘటన, నిందితుడిని వెంటనే అరెస్టు చేయండి:ఇన్చార్జి ఎస్పీకి మంత్రి సవిత ఆదేశం



అమరావతి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 08: : కడప జిల్లా వేముల మండలం కొత్తపల్లిలో యువతిని అతి కిరాతకంగా కత్తితో దాడి చేసిన ఉన్మాది కుళాయప్పను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇన్చార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడును జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ప్రేమించాలంటూ యువతిపై ప్రేమోన్మాది దాడి చేసిన విషయం తెలిసిన వెంటనే ఇన్చార్జి ఎస్పీతో మంత్రి ఫోన్లో మాట్లాడారు. పరారీలో ఉన్న నిందితుడిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత యువతికి మెరుగైన వైద్యమందించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. యువతికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితుడు ఎంతటివాడైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## వివేక్‌పై వ్యతిరేకత

మంచిర్యాల, డిసెంబర్ 8

చెన్నూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్ వ్యవహరిస్తున్న తీరును ప్రజానీకం చీదరించుకుంటున్నది. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి సమస్యలు పట్టించుకోకపోవడంతో ఆయనపై రోజు రోజుకూ వ్యతిరేకత పెరుగుతున్నది. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు సమస్యలపై నిలదీస్తున్నారు. ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ ప్రాధాన్యం తగ్గుతున్నది. ఇటీవల నియోజకవర్గంలో ఇద్దరు రాష్ట్ర మంత్రుల పర్యటన ఖరారై.. చివరి నిమిషంలో రద్దుకావడం ఇందుకు బలం చేకూరుస్తున్నది. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సమస్యలు తెలుసుకునేందుకు ప్రజలతో మమేకమైంది లేదు. ఏదో మొక్కుబడిగా చుట్టపు చూపుగా గ్రామాల్లో పర్యటించడం.. కనీసం కారులో నుంచి కింద అడుగుపెట్టకుండా.. సమస్యలు వినకుండా వెళ్లిపోతుండడంతో ప్రజల్లో అసహనం వ్యక్తమవుతున్నది.

ఆగస్టు 7న కోటపల్లి మండలం కొల్లూరు గ్రామానికి ఎమ్మెల్యే వివేక్ రాగా, 'మా ఊరిలో రోడ్లు సక్కగా లేవు. డ్రైనేజీలు లేక మురుగు నీరు రోడ్లపై పారుతుంది. జర్వాలు వచ్చి చస్తున్నా పట్టించుకుంటలేరు. సారూ%ౌ% మీరు ఇప్పుడా వచ్చేది' అంటూ గ్రామస్తులు నిలదీసిన విషయం విదితమే. అన్ని సమస్యలు పరిష్కరిస్తానంటూ హడావుడిగా వాహనంలో బయలుదేరిన ఆయనను మహిళలు అడ్డుకొని మరీ ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే సెప్టెంబర్ 6న చెన్నూర్ మండలం సుద్దాల గ్రామంలో పర్యటించగా అక్కడా గ్రామస్తులు సమస్యలపై ఎమ్మెల్యే వివేక్‌ను నిలదీశారు. గెలిచి తొమ్మిది నెలలు అవుతుందని, ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించారా అంటూ ప్రశ్నించారు. 'మీరు ఎంపీగా ఉన్నప్పుడు సుద్దాల వాగుపై బ్రిడ్జి నిర్మిస్తానని చెబితిరి.. ఆపై ఆ హామీని మరచిపోతిరి.

చివరికి బాల్క సుమన్ ఎమ్మెల్యే అయ్యాక సుద్దాల వాగుపై బ్రిడ్జి నిర్మించారు.' అంటూ ఆయనకు వివరించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ లేకపోతుండడంతో పశువులు విద్యుత్ షాక్‌కు గురై చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఏ గ్రామానికి వెళ్లినా.. అక్కడి కాలనీలు తిరిగింది లేదు. సమస్యలు తెలుసుకున్నది లేదు. కారు దిగకుండా ఏదో వచ్చామా.. పోయామా అన్నట్లు పర్యటనలు చేస్తుండడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇక ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కొన్ని గ్రామాల్లో ఆయన పర్యటించగా, రైతులు రుణ మాఫీపై ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు అందరికీ రూ. 2 లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పిన్రు. గెలిచినంక ఏవేవో కొర్రీలు పెట్టి గోస పెట్టుకుంటున్నరు.

ఇది మీకు న్యాయమా అంటూ రైతులు నిలదీశారు. కొన్ని గ్రామాల్లో తమకు రూ.500 గ్యాస్ సిలిండర్ రావడం లేదని ప్రశ్నించారు. ఇలా నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్‌పై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను తెలుసుకున్న కాంగ్రెస్ అధిష్టానం పార్టీలో ప్రాధన్యతను తగ్గించిందన్న చర్చనడుస్తున్నది. అందుకే చెన్నూర్‌లోని శివలింగాపూర్ వద్ద సింగరేణి ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్లాంట్, జైపూర్ సింగరేణి విద్యుత్ కేంద్రంలోని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఆగస్టు 31న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన ఖరారై.. చివరి నిమిషంలో రద్దు అయ్యింది. అదే రోజున పెద్దపల్లి జిల్లాతో పాటు మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క పర్యటించాల్సి ఉంది.అయితే పెద్దపల్లి జిల్లాలో మాత్రమే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించి, చెన్నూర్‌కు రాకుండానే వెళ్లిపోయారు. అలాగే ఈ నెల 6న మంత్రి సీతక్క చెన్నూర్ పర్యటన ఖరారు కాగా, ఆమె పర్యటన కూడా రద్దు అయ్యింది. చెన్నూర్ పట్టణంలో అమృత్ పథకంలో భాగంగా రూ .31 కోట్లతో నిర్మించే వాటర్ ట్యాంకు నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేయాల్సి ఉంది.

## బస్సుల్లేవ్.. తిప్పలు తప్పట్లేవ్

హైదరాబాద్: డిసెంబర్ 8శివారు ప్రాంతాల నుంచి నగరానికి రాకపోకలు సాగించే ప్రయాణికులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని మార్గాల్లో బస్సులు నడుస్తున్నా అక్కడ ఆపడం లేదని ప్రయాణికులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఆర్డినరీ సర్వీసులు లేక రెండు నుంచి మూడు కిలోమీటర్లు నడిచి అక్కడి నుంచి బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. అరకొర సర్వీసులు ఉండటంతో కాలేజీ విద్యార్థులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో ఫుట్‌బోర్డుపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.వివిధ మార్గాల్లో...ఎల్బీనగర్-ఇబ్రహీంపట్నం మార్గంలో బస్సులు లేక విద్యార్థులు ఫుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు అత్యంత రద్దీగా నడుస్తున్నాయి. 277ఎల్ బస్సులన్నీ ఎక్స్‌ప్రెస్‌లే ఉన్నాయని ఆర్డినరీ బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.కోఠి-పటాన్‌చెరు రూట్‌లో 222 నంబర్ బస్సులు, సికింద్రాబాద్-జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు మార్గంలో నడిచే 47 నంబర్ బస్సులు సాగర్ సొసైటీ బంజారాహిల్స్ బస్టాప్ మీదుగా ప్రయాణిస్తుంటాయి. ఇక్కడ ఉదయం, సాయంత్రం వేళల్లో ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు ఉన్నా బస్సులు ఆపడం లేదని ఓ ప్రయాణికుడు వాపోయాడు.అఫ్జల్‌గంజ్-తుకారాం గేట్ (రూట్ 38) మార్గంలో తక్కువ బస్సులు నడుపుతుండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. ఈసీఐఎల్-సికింద్రాబాద్ జంక్షన్ (37రూట్)లో బస్సులు నడపాలంటూ గత కొంత కాలంగా ప్రయాణికులు, విద్యార్థులు కోరుతున్నారు. వేర్వేరు కళాశాలల విద్యార్థులు ఒక కిలోమీటర్ నడిచి నేరేడ్‌మెట్ బస్టాండ్ వెళ్లి అక్కడి నుంచి మరో బస్సులో ఇంటికి చేరుకుంటున్నారు.

## ఉపాధి కూలీల సందేహాలకు... యాప్‌తో నివృత్తి

మిర్యాలగూడ అర్బన, డిసెంబర్ 8 : గ్రామీణ ప్రాంతకూలీల వలసలను అరికట్టేందుకు మహాత్మాగాం?ధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోంది. 2006 నుంచి అమల్లోకి వచ్చిన ఈ పథకం వినియోగంలో అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. కూలీలకు పనికల్పన మొదలు హాజరు నమోదు, వేతనాల చెల్లింపు వరకు పూర్తిస్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీనికి తోడు ఉపాధిహామీ పథకం కింద పనులకు హాజరైన కూలీల వేతనాలకు సంబంధించిన వివరాలను తెలుసుకునేలా తాజాగా 'జనమనరేగా' యాప్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తాజాగా వినియోగంలోని తెచ్చింది. పనుల నిర్వాహణ, అమలు, వేతనాల చెల్లింపు వివరాలను కూలీలు నేరుగా తెలుసుకునేలా యాప్‌ను రూపొందించారు. కూలీల హాజరు నమోదులో పారదర్శకత, అవినీతి, అక్రమాలను పసిగట్టే అవకాశం కల్పించింది. పనులకు హాజరైన కూలీలు తమ వేతనాల వివరాలను తెలుసుకునేందుకు ఈజీఎస్ కార్యాలయం, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో కూలీలకు అక్కడ సరైన సమాధానం లభించక ఇబ్బందిపడుతున్నారు. గత ఏడాది కేంద్ర తనిఖీ బృందం కూలీలు ఎదుర్కొంటున్న పలు అంశాలను అధ్యయనం చేసి పరిష్కారమార్గం కోసం జరిపిన అన్వేషణలో భాగంగా 'జనమనరేగా' యాప్ రూపం దాల్చింది. దీంతో కూలీలు అధికారుల, సిబ్బందిని నేరుగా కలువకుండానే తమ స్మార్ట్‌ఫోన ద్వారా చేసినపని రోజులు, జమ చేయబడ్డ వేతనాల వివరాలు ఇక నుంచి అరచేతిలో కనిపిస్తాయి.

# సెస్‌కు తోడ్పాటు అందించండి

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 8

: సిరిసిల్ల విద్యుత్ సరఫరా సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కోరారు. కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను సెస్ చైర్మన్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు, అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. వేములవాడ



రాజరాజేశ్వర స్వామి చిత్రపటం, ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సెస్ పరిధిలోని విద్యుత్ బకాయిలతోపాటు సమస్యలను పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వ విద్యుత్ రాయితీలను సెస్‌కు అందించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యుత్ సహకార సరఫరా సంస్థలను కాపాడుకోవడంతోపాటు కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతీ పథకాన్ని సెస్‌కు అందించి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి డైరెక్టర్లు కొట్టేపల్లి సుధాకర్, వరసు కృష్ణహరి పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన బీజేపీ నాయకులు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు మార్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ కుమార్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రెడ్డబోయినగోపీ, రేగుల మల్లికార్జున్, మాజీ ఎంపీపీ బండ మల్లేష్‌యాదవ్, గోపు బాలరాజు, బూర విష్ణువర్ధన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఆధ్యాత్మికత ఉట్టిపడుతోంది

మంథని, ౼డిసెంబర్ 8 మంత్రపురిగా పేరుగాం చిన మంథనిలో ఆధ్యాత్మికత ఉట్టిపడుతోందని భారత జట్టు మాజీ క్రికెటర్ వెంకటపతిరాజు అన్నారు. ఎ మంథనిలోని గ్రౌతమేశ్వర, రామాలయం, బాలసరస్వతీమాత, మహాలక్ష్మి, భిక్షేశ్వ రాలయం, ఓంకారేశ్వరాలయం, హనుమాన్ ఆలయా ల్లో సోమవారం తన సతీమణి ఉమామహేశ్వరీతో కలిసి వెంకటపతిరాజు ప్రత్యేక అభిషేకాలు, అర్చన లు, పూజలు నిర్వహించారు. ఇటీవల ప్రముఖ స్పోర్ట్స్ జర్నలిస్టులు, క్రికెట్ కామెంటేటర్లు మహావాది సుధీర్, విజయ్‌కుమార్‌ల మాతృమూర్తి సరోజనీదేవీ స్వర్గస్థులైన సందర్భంగా



వెంకటపతిరాజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. మంథనిలో పురాతన ఆలయాల ను సందరిస్తే ఎంతో తృప్తి కలిగిందన్నారు. తెలంగా ణలో మంథని ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకుందన్నారు. మేధావుల గడ్డగా పేరుగాం చిన, సనాతన సంప్రదాయాలను పాటిస్తున్న మంథ నికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వెంకటపతిరాజు దంపతులను పెంజేరుకట్ట హను మాన్, సీలేశ్వర-సిద్ధశ్వరాల యం తరుపున లోకే మనోహర్ శాలు వాతో సన్మానించి జ్ఞాపికను అం దజేశారు. మంథనికి వచ్చిన క్రికెటర్ వెంకటపతిరాజు చూడ టానికి, ఫొటోలు దిగడానికి యు వకులు ఉత్సాహాన్ని చూపారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌ప ర్సన్ పెండ్రి రమ-సురేష్ రెడ్డి, కౌన్సిలర్ చొప్పకట్ల హన్మంతు, కాంగ్రెస్ నేతలు ఉప్పట్ల శ్రీనివాస్, పెంటరి రాజు పాల్గన్నారు.

# నిండుకుండలా మిడ్ మానేరు

బోయినపల్లి, డిసెంబర్ 8: శ్రీరాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేరు) నిండు కుండలా మారింది. మేడిగడ్డ ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతలు లేకపోవడంతో ఈ ఏడాది మిడ్ మానేరు పూర్తిస్థాయిలో నిండుతుందా? అనే సందేహం తలెత్తింది. అయితే ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ నుంచి వరద నీరు వచ్చి చేరడంతో జలకళను సంతరించుకుంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి శనివారం ఉదయం వరకు మిడ్ మానేరులోకి 48.859 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా ఇందులో శ్రీపాద ఎల్లంపల్లి ఎత్తిపోతల ద్వారా 23.978 టీఎంసీలు, ఎస్సారెస్పీ నుంచి 12.376, ప్రాజెక్టు ఎగువ భాగాన కురిసిన వర్షాలతో మానేరు, ములవాగు ద్వారా 12505 టీఎంసీల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరింది. మిడ్ మానేరు నుంచి ఎల్ఎండీ ప్రాజెక్టుకు 10.127 టీఎంసీలు, ప్యాకేజీ 10లోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 17.534 టీఎంసీలు కుడి కాలువకు 0.079 మిషన్ భగీరథక, నీటి ఆవిరి కింద 0.813 టీఎంసీలు తరలివెళ్లాయి. దీంతో మిడ్ మానేరుపై ఆధారపడిన ప్రాజెక్టులకు నీటి కష్టాలు తప్పడంతో ప్రాజెక్టుపై ఆధారపడిన పంట భూములకు వానాకాలం, యాసంగి సాగుకు డోకా లేకుండా పోయింది.

# సర్వే 'సమగ్ర'మేనా?

కరీంనగర్‌గ ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ స్థితిగతులతోపాటు కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సర్వత్రా చర్చ జరుగుతోంది. 2014 ఆగస్టు 19న సమగ్ర కుటుంబ సర్వేను రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించారు. ఈ సర్వేతో భావితరాలకు మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో భాగస్వాములై సమాచారమివ్వాలని, సర్వే ప్రామాణికంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించడంతో దేశ, విదేశాల్లో నుంచి స్వగ్రామాలకు చేరుకొని సమాచారమందించారు. అయితే ఆ సర్వే వివరాలను వెల్లడించలేదు. ఆసర్వేను ఆనాటి ప్రభుత్వం పక్కనపడేసింది. సర్వే ఆధారంగా ఏ ఒక్కరికీ లబ్ధి చేకూరలేదు. మళ్లీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతున్నది.

ఎన్నో సందేహాలు

ఈ సర్వే సమాచారాన్ని ప్రామాణికంగా చేసుకొని



రేషన్‌కార్డులను, పెన్షన్లను, ఇతర పథకాలలో అక్రమంగా లబ్ధి పొందుతున్నవారిని తొలగిస్తుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుల గణన కోసమే ఈ సర్వే చేపడితే కులం, మతం ఏమిటనే వాటిని తెలుసుకోకుండా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయాలకు సంబంధించిన 112 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని ఎందుకు రూపొందించి సమాచారం తీసుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి ఆస్తి వివరాలను వేర్వేరుగా ఎలా ఇవ్వాలి, ఆస్తుల వివరాలు ఇస్తే మంచిదా లేదా, వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందితే వాటి వివరాలనుతెలిపితే భవిష్యత్‌లో వాటిని ఇస్తారో లేక రద్దు చేస్తారో... కొత్తగా మరే పథకాల ద్వారా లబ్ధి లభిస్తుందో లేదోనన్న అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత చదవులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు, దేశాలకు వెళ్లిన వారి సమాచారం ఇక్కడ ఇవ్వడమా లేదా అని తేల్చుకోలేకపోతున్నారు. స్వగ్రామాల నుంచి పట్టణాలు, నగరాల్లో ఉంటూ వారి స్వగ్రామాల్లో తల్లిదండ్రులు ఉంటే వారి సమాచారాన్ని పట్టణాల్లో ఇవ్వడమా, గ్రామాల్లో ఇవ్వడమా... అక్కడ ఒక ఇల్లు ఉ ంటుంది... ప్రస్తుత నివాస ప్రాంతాల్లో మరో ఇల్లు ఉంటుంది, రెండు కుటుంబాలు ఇచ్చేది ఒకే సమాచారం కాదా... రేషన్‌కార్డు కొందరికి గ్రామాల్లో ఉండి, వారు ఇతర ప్రాంతాల్లో నివాసముంటూ ఆధార్‌కార్డు తీసుకునే వారు ఏ సమాచారమివ్వాలి... సమాచారమిస్తే ఏమైనా లాభముంటుందా... లేక నష్టం జరుగుతుందా, బ్యాంకు ఖాతాలు, ఆస్తులకు సంబంధించిన వివరాల డాక్యుమెంట్లను ఇవ్వడమా లేదా అనే దానితో సమగ్ర సర్వేపై సర్వత్రా చర్చ జరుగుతోంది. మూడురోజులుగా ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలను తీసుకొని ఇళ్లకు స్టిక్కరింగ్ చేస్తున్న ఉద్యోగులతో వారికున్న సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. దానికి వారు ఇళ్ల వద్దకు ప్రశ్నావళితో వచ్చే వారు సమగ్ర సమాచారమిస్తారని, తాము కేవలం కుటుంబ వివరాలను తీసుకొని ఇంటికి స్టిక్కర్ వేస్తామని అంటున్నారు. ఎన్యూమరేటర్లు అన్ని వివరాలు చెబుతారని, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు దగ్గర ఉంచుకోవాలని చెబుతున్నారు. వారి సందేహాలను నివృత్తి చేయడం లేదు. దీనితో సర్వేపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు, ప్రత్యేకాధికారులు కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వడం లేదనే అభిప్రాయం వ్య క్తమవుతోంది.

తేలని కుటుంబాల లెక్క

నవంబరు 6 నుంచి 30వ తేదీ వరకు సమగ్ర సమాచారంతో సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. 6,7,8 తేదీల్లో ఇంటి నంబర్ల ప్రకారం ఇళ్లకు వెళ్లి ఆయా ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి... ఆ కుటుంబ సంఖ్య తెలుసుకొని ఆ ఇంటికి స్టిక్కరింగ్ చేయాలని నిర్దేశించింది. ఇంటికి స్టిక్కరింగ్ చేసిన తర్వాత కుటుంబాల సంఖ్యను బట్టి 150 కుటుంబాలకు ఒక్కరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించి ఈనెల 9 నుంచి 30వ తేదీ వరకు సమగ్ర సమాచారంతో సర్వే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని 15 మండలాలు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీలను 1,958 ఎలక్టోల్ బ్లాక్‌లుగా విభజించి, సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు 1,964 మంది ఎన్యూమరేటర్లను, 207 మంది సర్వేయర్లను నియమించారు. మున్సిపాలిటీల్లో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, ఎమ్యూనరేటర్లు, సర్వేయర్లను, ప్రత్యేకాధికారులను నియమించుకుని శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం ఈనెల 6 నుంచి ఇంటింటికి వెళ్లి కుటంబాల వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేస్తున్నారు. 8వ తేదీ సాయంత్రంలోగా స్టిక్కరింగ్ పూర్తి చేయాల్సి ఉండగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో చాలా మేరకు కుటుంబాల వివరాలను సేకరించలేదు.. మండలాలు, గ్రామాల్లోనూ కుటుంబాల వివరాల సేకరణ పూర్తి కాలేదని చెబుతున్నారు. దీంతో స్టిక్కరింగ్ అయిన ప్రాంతాల్లో సర్వే చేపడుతూనే మరోవైపు సమాచార సేకరణను శనివారం నుంచి ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయవచ్చని అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలిసింది. శుక్రవారం సాయంత్రం వరకు మండలాలకు సర్వేకు సంబంధించిన ప్రశ్నావళి చేరకపోవడంతో శనివారం సర్వేపై గందరగోళం నెలకొందని ఉద్యోగులు చెబుతున్నారు. ఓవైపు ప్రజలకు సందేహాలు, మరోవైపు ఇలాంటి గందరగోళ పరిస్థితుల మధ్య సర్వే ఎలా జరుగుతుందోననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 'వందే భారత్'కు హాల్టింగ్ ఇవ్వరూ...!

మంచిర్యాల, ౼డిసెంబర్ 8 నాగ్‌పూర్-సికింద్రాబాద్ మధ్య నూతనంగా ప్రవేశపెట్టిన వందే భారత్ రైలుకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలనే డిమాండ్‌లు రోజురోజుకూ పెరుగుతోంది. ఈ రైలు మంగళవారం మినహా రోజూ నడువనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వందేభారత్ రైలు సేవలు విశాఖ ప ట్నం-సికింద్రాబాద్, కాచిగూడ-తిరుపతి మధ్య నడుస్తున్నాయి. ఈ రెండు రైళ్లను దక్షిణ మధ్య రైల్వేకు కేటాయించారు. తాజా సర్వీసు సెంట్రల్ రైల్వే కేటాయించిన నాగ్‌పూర్ డివిజన్‌కు చెందినది. సోమవారం ప్రధాని నరేంద్రమోదీ ఈ రైలుకు పచ్చజెండా ఊపనున్నారు.

మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలి....

వందే భారత్ సేవలకు ప్రస్తుతం ప్రజల నుంచి అధిక డిమాండ్ లభి స్తోంది. దీని రవాణా చార్జీలు కొంత అధికంగా ఉన్నా ఆర్టీసీతో పోల్చితే పెద్ద గా తేడా ఏమీ లేదు. త్వరగా తమ ప్రయాణం



ముగించాలనుకున్న వారం తా వందేభారత్‌ను ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ రైలుకు ప్రస్తుతానికి రామగుండం, ఖాజీపేటలో మాత్రమే హాల్టింగ్ ఇస్తు న్నారు. మంచిర్యాలలో ఇవ్వకపోవడంతో ప్రయాణికులు తీవ్ర నిరాశకు గురవుతు న్నారు. వందేభారత్‌కు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు రైల్వే జీఎంకు లేఖలు రాశారు. మంచి ర్యాలలో హాల్టింగ్ ఇస్తే కాగజ్‌నగర్ నుంచి బెల్లంపల్లి, తదితర ప్రాంతాల నుంచి ప్రయాణికులు ఇక్కడి వచ్చే అవకాశం ఉంటుంది.

మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు అధిక సంఖ్యలో ప్రయాణం

మంచిర్యాల నుంచి ప్రయాణికులు అధిక సంఖ్యలో నిత్యం హైదరాబాద్ వెళ్తుంటారు. బస్సులో ప్రయాణించడం వల్ల అధిక సమయం వృథా అవుతోంది. మంచిర్యాల నుంచి రాత్రి సమయంలో ఎక్కువ మంది ప్రయా ణిస్తున్నారు. దీంతో ఆర్టీసీ లహరీ బస్సును ప్రవేశపెట్టంది. స్లీపర్ బస్సు కావడంతో దీనికి ఆదరణ ఉంది. అయితే తక్కువ సమయంలో వందేభారత్ రైలులో హైదరాబాద్ చేరే అవకాశం ఉంది.

వందేభారత్ రైలుకు రామగుండం నుంచి సికింద్రాబాద్ వెళ్లేం దుకు రూ.600ల పైచిలుకు ధరను నిర్ణయించారు. ఇంటర్‌సిటీ, సిర్పూర్ కాగజ్‌నగర్ తదితర సూపర్ ఫాస్ట్ రైళ్లతో పోల్చితే వందేభారత్ టికెట్టు ధరలు సుమారు నాలుగు రెట్లు అధికంగా ఉ న్నాయి. ఆర్టీసీలో కొత్తగా ప్రవేశపెట్టిన లహరీ ఏసీ బస్సుల్లో సీటింగ్ టికెట్టు రూ.600ల పైగానే ఉండగా స్లీపర్‌కు రూ. 800 పైనే ఉ ంది. మంచిర్యాల నుంచి సికింద్రాబాద్‌కు బస్సులో ప్రయాణానికి కనీసం ఐదు గంటల సమయం పడుతుండగా వందే భారత్ రైలు ద్వారా నాలుగు గంటల లోపు చేరుకునే వీలుంది. సమయం కలిసి రావడంతో పాటు వాష్‌రూమ్స్ సౌకర్యం కూడా ఉండటంతో ప్రయాణికులు మొగ్గు చూపే అవకాశాలున్నారు. మంచిర్యాల నుంచి కాజీపేట, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు నిత్యం వివిధ రైళ్ల ద్వారా మంచిర్యాల నుంచి కనీసం ఆరు వేల మంది ప్రయాణిస్తుండగా వారిలో కొందరు వందేభారత్‌ను ఆశ్రయించే వారు. ప్రయాణికులు మంచిర్యాల నుంచి గోదావరిఖని మీదుగా రామగుండం వెళ్లి అక్కడి నుంచి వందేభారత్ ఎక్కాల్సి ఉంటుంది. ఇది ప్రయాణికులకు అధిక వ్యయప్రయాసలను కలిగించే అంశం.

౼3 గంటల్లోనే రాజధానికి

వందేభారత్ రైలు ఈ మార్గంలో నడపడాన్ని అంతా స్వాగతిస్తున్నారు. ప్రస్తుతానికి రామగుండంలో హాల్టింగ్ ఇవ్వడంతో అక్కడి నుంచి సికింద్రాబాద్‌కు కేవలం మూడు గంటల్లోనే చేరుకోవచ్చు. తెలంగాణలో ఈ సర్వీసుకు కేవలం రామగుండం, ఖాజీపేటలో మాత్రమే హాల్టింగ్ కల్పించారు. రోజూ ఉదయం 5 గంటలకు నాగ్‌పూర్‌లో (ట్రైన్ నంబరు 20101) బయల్దేరుతుంది. రామగుండంలో ఉదయం 9.15 గంటలకు చేరుతుంది. సికింద్రాబాద్‌లో మధ్యాహ్నం 12.15 గంటలకు ఉంటుంది. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు సికింద్రాబాద్ నుంచి (ట్రైన్ నెం.20102) బయల్దేరి రామగుండానికి మధ్యా హ్నం 3.15 గంటలకు చేరుకుంటుంది. 20 కోచ్‌లు ఉండే ఈ రైలు సోమవారం నుంచి సేవలు అందించనుంది.

# పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

అంతర్గాం, డిసెంబర్ 8

: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశ లు పాడుపడుతానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. రామగుండం రైల్వేస్టేషన్ లో నాగపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించి ఈ మేరకు మాట్లాడారు. రైల్వేశాఖ నూతనంగా వందే భారత్ రైలును ప్రవేశపెట్టగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా ప్రారంభోత్సవం చేశారు. నాగాపూర్‌లో సాయం త్రం ఐదు గంటకు ప్రారంభమైన రైలు రాత్రి 8.30గంటలకు రామగుండానికి చేరుకుంది. వందే భారత్ రైలు మంగళవారం మినహా ప్రతి రోజు నాగపూర్‌లో ఉదయం ఐదు గంట లకు బయలుదేరి రామ గుండానికి 9.10 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 12.15గంటలకు చేరుకుంటుంది. వందే భారత్ రైలు రామగుండంలో నిలుపు దల చేయడానికి రైల్వే మంత్రిని కలిసి కోరడం జరిగిందని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ ప్రజల దీవెనతో పార్లమెం ట్‌లో సమస్యలపై గళమెత్తుతానని పేర్కొన్నా రు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, బీజేపీ రామగుం డం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, రైల్వే ఉన్నతాధికారులు ఏడీఆర్‌ఎం రాజీవ్ గంగేలి, వామనమూర్తి, రజనేష్ కుమార్, రామగుం డం సీపీ శ్రీనివాస్, రవి, రాజమోహన్, ఆర్‌పీఎఫ్ సీఐ సురేష్‌గౌడ్, కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉధృతంగా వరద కాలువ

గంగాధర, ౼డిసెంబర్ 8 గంగాధర మండల పరిధిలో వరద కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుంచి 19 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో వరద కాలువలో నీరు బ్రిడ్జి అంచులను తాకుతూ ప్రవహించింది. మండలంలోని ర్యాలపల్లి, కొండయ్యపల్లి, బూరుగుపల్లి, నాగిరెడ్డిపూర్, కొండన్నపల్లి, రంగరావుపల్లి, తాడిజెర్రి, గర్షకుర్తి, ఆచంపల్లి గ్రామాల్లో వరద కాలువ నిండుగా ప్రవహిస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు పెరిగి సాగు నీటికి ఇబ్బందులు తొలగుతాయని రైతులు అన్నారు.

తిమ్మాపూర్: దిగువ మానేరు రిజర్వాయర్ (ఎల్‌ఎండి)లో నీటి నిలవలు పూర్తిస్థాయికి చేరడంతో గంటలకు గేట్లు పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయనున్నట్లు ఎస్సారెస్పీ ఈఈ పి నాగభూషణరావు ఒక ప్రకటనలో తెలిపారు. డ్యాం నుంచి ఐదు వేల క్యూసెక్కుల నీటిని మానేరు నదిలోకి వదలాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీసు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో దండోరా వేయించాలని సూచించారు. నదీ పరివాహక ప్రాంతాల్లోకి పశువులు, గొర్రెలు, మేకలు వెళ్లకుండా చూసుకోవాలని, చేపలుపట్టేవారు, గొర్రె కాపరులు, రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# జీతాలు మాకెందుకివ్వరు?

తాండూరు, డిసెంబర్ 8

మాతో కలిసి పని చేసే కార్మికులకు జీతాలు ఇస్తున్నారు.. మేము కూడా పని చేస్తున్నాం కదా.. మరి ఎందుకు జీతాలు ఇవ్వడం లేదని ఇద్దరు మున్సిపల్ కార్మికులు పెట్రోల్ బాటిల్‌తో నిరసన తెలిపారు. తాండూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులు నర్సిములు, జ్యోతిలు తమకు జీతాలు ఇవ్వాలంటూ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. ఐదు సంవత్సరాలుగా మున్సిపాలిటీలో పనులు చేయించుకుంటున్నారని, మాతో పాటు పనిచేసిన 9 మందికి జీతాలు ఇచ్చారని, మాకు మాత్ర ఎందుకు ఇవ్వడం లేదని మీడియా ఎదుట వాపోయారు. అధికారులు జీతం ఇస్తామని హామీ ఇచ్చేవరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించారు. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పెట్రోల్ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ విక్రమ సింహారెడ్డి వచ్చి కార్మికులను సముదాయించే యత్నం చేయగా.. మాకు అన్యాయం చేస్తున్నారంటూ వాగ్వాదానికి దిగారు. కాగా, ఇంతకుముందు పనిచేసిన కమిషనర్.. కలెక్టర్ వద్ద తీసుకొచ్చిన అప్రూవల్‌లో నర్సిములు, జ్యోతి పేర్లు లేవని, ఇప్పుడేమీ చేయలేమని కమిషనర్ వివరించారు. ఫైల్‌ను పరిశీలిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. దాంతో కార్మికులు నిరసనను విరమించారు. అనంతరం నర్సిహులు మీడియాతో మాట్లాడుతూ ఐదుళ్లుగా పని చేస్తున్నామని, మాతో పాటు పనిచేసిన 9 మందికి జీతాలు వేశారు. మాకు వేయమంటే మీ పేర్లు లేవని చెబుతున్నారు. మా ఇద్దరి పేర్లు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఏడాదిగా జీతం డబ్బుల గురించి అడిగితే.. ఈ సార్ వద్దకు.. ఆ సార్ వద్దకు పొమ్మంటూ తిప్పించుకుంటున్నారని వాపోయాడు. అదేవిధంగా జ్యోతి మాట్లాడుతూ 9 మంది కార్మికులకు జీతాలు వేసిన అధికారులు మా ఇద్దరిని పట్టించుకోవడం లేదని తెలిపింది. తాము కూడా వాళ్లలాగే ఐదేళ్లుగా పని చేస్తున్నామని, మేం ఏం పాపం చేశామని వాపోయింది. కలెక్టర్ సార్ వద్దకు వెళ్తే సంతకం చేసి మున్సిపల్ ఆఫీసుకు పంపించారని, తీర్మానంలో కూడా మా పేర్లు ఉన్నాయని తెలిపింది. మాకు న్యాయం జరిగేవరకూ పోరాడుతూనే ఉంటామని చెప్పింది.

# రాత్రివేళ 'సరుకుల' పంపిణీ

బషీరాబాద్, ౼డిసెంబర్ 8: మండలంలోని గొట్టిగకలాన్ రేషన్ డీలర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీనెల రేషన్ బియ్యం రాత్రి వేళల్లో పంపిణీ చేస్తుండటంతో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో డీలర్ వద్దకు వెళ్లి బియ్యం మూటలు తీసుకెళ్లేందుకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్థానికులు ఆగ్రహం వెళ్లగక్కుతున్నారు. డీలర్ ప్రైవేటు ఉద్యోగం చేయడంతోనే రాత్రివేళ రేషన్ సరకులు పంపిణీ చేస్తున్నారని స్థానికుడు కొత్తూరు రాములు ఆరోపించాడు.

భారత శక్తి



## భూగర్భజలాల పెంపుపై అవగాహన

మర్పల్లి, డిసెంబర్ 8

: ఏడాదికి రెండు పంటలు పండించేందుకు భూగర్భజలాలు ఎలా పెంచాలనే దానిపై ఢిల్లీ ఎన్‌జీవో మధుసూదన్‌తివారీ, సుమిత్ బృందం అవగాహన కల్పించింది. మర్పల్లి మండలంలోని కల్కోడ గ్రామంలో బృందం పర్యటించి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భూగర్భజలాలు పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తుందని తెలిపారు. భూ గర్భజలాలు పెంచిన గ్రామాల్లో దాదాపు రెండు వేల ఎకరాలకు పైగా నీరు అందే విధానంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 8 రాష్ట్రాల్లో ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా మర్పల్లి, బొంరాసపేట్, కోట్‌పల్లి మండలాల్లోని ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వచ్చేనెల 12న మూడు మండలాల రైతులతో సలహాలు, సూచనలు తీసుకొని భూ గర్భజలాలు పెంచే విధంగా అవగాహన కల్పిస్తామన్నారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, ఎంపీడీవో రాజమల్లయ్య, ఏపీవో అంజిరెడ్డి, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

షాద్‌నగర్, డిసెంబర్ 8

వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఆయన షాద్‌నగర్‌లోని కమ్యూనిటీ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జ్వరాలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ షాద్‌నగర్ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 9 డెంగీ కేసులు నమోదు కాగా 8 మంది కోలుకోగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు రెఫర్ చేశామన్నారు. విష జ్వరాలు, డెంగీ, చికెన్‌గున్యా వ్యాధులను నిర్ధారణ చేయడానికి అవసరమైన కిట్లను ఇప్పటికే ఆస్పత్రులకు పంపిణీ చేశామన్నారు. ఒంట్లో ఏ మాత్రం నలతగా ఉన్నా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత లేకపోవడం వల్లనే డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ఈ వ్యాధుల నుంచి దూరంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యవంతులు కూడా కాచి వడబోసిన గోరు వెచ్చటి నీళ్లు, అప్పుడే వండిన పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు డీడీఎంహెచ్‌వో విజయలక్ష్మి, కమ్యూనిటీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె శ్రీనివాసులు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడించాలి

వికారాబాద్, డిసెంబర్ 8

విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. యంగ్ ఓరేటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంత్ర,




శిక్షాలోకం, భారత్ దేఖో, అలోకిత్ సంస్థలు పాల్గొని మండల రీసోర్స్‌పర్సన్లు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాల బోధనతో పాటు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మాతృభాషతో పాటు ఆంగ్లంలో కూడా మాట్లాడగలుగుతామనే విశ్వసాన్ని పెంపొందించాలని సూచించారు. వారంలో రెండు రోజులు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యంపై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని సూచించారు.

బోధించే సబ్జెక్టుపై ఉపాధ్యాయులకు పూర్తి పట్టుఉన్నప్పుడే విద్యార్థుల్లోనే నైపుణ్యాన్ని ప్రదర్శింపజేయాలని కలెక్టర్ తెలిపారు. చిత్ర, సంభాషణతో పాటు వివిధ అంశాలతో పిల్లల్లో ఎలాంటి భయం లేకుండా ఇంగ్లీషలో మాట్లాడే విధంగా శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఓరేటర్స్ క్లబ్ నిర్వహిస్తున్న వర్క్‌షాపు ఉపాధ్యాయులకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ వర్క్‌షాపు కార్యక్రమానికి అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి నిర్వాహక ముఖ్యులు పవిత్ర, అభిజిత్‌లతో సంస్థలసభ్యులు నిక్షిత్, మొహవిన్, యాన్ని, ఎలిజిబిత్ పాల్గొన్నారు

# శిఖం.. ఖతం

భూపాలపల్లి, డిసెంబర్ 8 జిల్లా కేంద్రం భూపాలపల్లిలో కబ్జాల పర్వం కొనసాగుతోంది. చెరువులు, పంట కాల్వలు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. చూస్తూ చూస్తుండగానే వెంచర్లు, కట్టడాలు వెలుస్తున్నాయి. కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలోని గోరంట్లకుంట శిఖం భూములు పూర్తిగా అన్యాక్రాంతమయ్యాయి. సర్వే నంబర్ 209లోని 22.19 ఎకరాల శిఖం భూమిని అక్రమార్కులు కాజేశారనే ఆరోపణలు ఉన్నాయి. వెంచర్లు, సాగు భూములు చేయడంతోపాటు మాజీ ఎమ్మెల్యే ఏకంగా గుడి కట్టి, దానికి అనుబం?ధంగా కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అలాగే మునిసిపల్ కౌన్సిలర్ ఒకరు శిఖం భూమిలో వెంచర్ వేసి ప్లాట్స్‌గా అమ్మేసుకున్నారనే ఆరోపణలు



కూడా ఉన్నాయి. అలాగే భాస్కర్‌గడ్డ వద్ద 255, 256 సర్వే నంబర్లలో ఉన్న బొబ్బగట్టు మాటు పంట కాల్వలను పలువురు అక్రమార్కులు ధ్వంసం చేసి వెంచర్ వేశారని తెలుస్తోంది.

జిల్లా కేంద్రంలోని గోరంట్ల కుంట ఉన్న సర్వే నంబర్ 209లోని 22.19 ఎకరాల్లో 1.32 గుంటలను అప్పటి అధికార పార్టీ కౌన్సిలర్, ఆయన అనుచరులు కబ్జా చేశారనే ఆరోణలు ఉన్నాయి. 209 సర్వే నంబర్‌ను 213 నంబర్‌గా నాలా కన్వర్షన్ చేసుకున్నారని, ఆక్రమించిన భూమిని వెంచర్‌గా చేసి ప్లాట్స్ అమ్మేసుకున్నారని తెలుస్తోంది. విచిత్రం ఏమిటంటే.. ఈ వెంచర్‌లో విద్యుత్‌శాఖ అధికారులు కరెంటు కనెక్షన్ కూడా సమకూర్చారు. అలాగే మరో 15 గుంటల భూమిని ఆక్రమణదారులు ఓపెన్ ప్లాట్స్‌గా అమ్ముకొని జేబులు నింపుకున్నారు. మరికొందరు 1.25 ఎకరాల చెరువు భూమి ఆక్ర మించి వ్యవసాయం చేస్తున్నారు. అంతేకాదు.. తమ కబ్జాలో ఉన్న భూములను కాపాడుకోవడానికి అక్రమార్కులు అనేక దారులు వెతుక్కుంటు న్నారని సమాచారం. గతంలో ఉన్న పార్టీ కండువాను తీసి పారేసి.. ప్రస్తుత అధికార పార్టీ పంచాన చేరారనే విమ ర్శలు వస్తున్నాయి. గోరంట్ల కుంట ఆక్రమ ణలకు గురికావడం వెనుక భూపాలపల్లి మండలంలో గతంలో పనిచేసిన తహ సీల్దార్ పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చెరువు శిఖానికి చెందిన 209 సర్వే నంబర్‌లోని 1.32 ఎకరాల భూమిని 213 సర్వే నంబర్‌గా నాలా కన్వర్షన్ చేసి అక్రమార్కులకు ఆయన సహకరించారనే వాదనలు ఉన్నాయి.

హైకోర్టు మెట్లెక్కిన ఇరిగేషన్ శాఖ

మంజూర్‌నగర్‌లోని గోరంట్ల కుంట శిఖం భూమిలో జరిగిన అక్రమాల పై నీటి పారుదలశాఖ, సర్వే ల్యాండ్, మునిసిపాలిటీ, రెవెన్యూ అధికారు లు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. ఇక్కడ అక్రమాలు చోటు చేసుకున్నట్లు తేల్చారు. చెరువు శిఖం హద్దులను కుడా ఏర్పాటు చేశారు. శిఖం భూమిలో వెంచర్, వ్యవసాయ భూమి, వెంకటేశ్వర ఆలయం నిర్మాణం, కాంప్లెక్స్ కట్టడంతో పాటు అప్పటి ఎమ్మెల్యే కాంప్లెక్స్, ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో ఆలయం, కాంప్లెక్స్ నిర్మాణాలు కోర్టు పరిధిలో ఉండటం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లు ప్రభుత్వ నిర్మాణాలు కావడంతో అధికారులు వీటిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదు. శిఖంలో వెలిసిన ఇతర కట్టడాలపై చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వలంటూ నీటిపారుదల శాఖ అధికారులు ఈ ఏడాది జనవరి 29న అప్పటి కలెక్టర్ భవేష్ మిశ్రాకు లేఖ రాశారు. ఈ ఆక్రమణలపై ఆయన ఏమీ తేల్చకపోవడంతో చేసేదేమీ లేక ఇరిగేషన్ అ?ధికారులు ఏప్రిల్ 26న హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

హైదారాబాద్‌లో ధ్వంసమవుతున్న చెరువులను పరిరక్షించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసిస్ట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్)పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనూ అలాంటి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. హైడ్రా మాదిరి భూడ్రా (డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసిస్ట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) ఏర్పాటు చేసి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమార్కులను ఉపేక్షించేది లేదు. అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు వెనుకాడం. దీని కార్యాచరణపై ఎస్పీతో చర్చిస్తాను.

## ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను పరిరక్షించండి

షాద్‌నగర్ అర్బన్, డిసెంబర్ 8 చెరువులు, కుంటలు, పాటుకాలువలను పరిరక్షించుటలో పాలకులు స్వార్థపూరితంగా వ్యవహరించడంతోనే ప్రకృతి ప్రకోపానికి కారణమవుతున్నదని, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను పరిరక్షించాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఫరూఖ్‌నగర్ శివారు జాలాదికుంట, మామిడికుంటలను టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. రెండు కుంట మ్యాప్‌లను, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో కట్టిన



నిర్మాణాలను పరిశీలించారు. జాలాదికుంట, మామిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో సీఎసకే విల్లాలను నిర్మించారని, వాటిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఆజాం అల్లిఖాన్ తోటలోని చారిత్రాత్మక కట్టడాలను సైతం కూల్చి, పూడ్చివేసి, సీఎసకే విల్లాలను నిర్మించారని గుర్తుచేశారు. ఈ వ్యవహారాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్‌రెడ్డి, అధికార ప్రతినిధులు నెల్లూరు దుర్గాప్రసాద్, డాక్టర్ ఏఎస్ రావులు డిమాండ్ చేశారు. టీడీపీ నాయకులు లింగారం కుమార్‌గౌడ్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, గంధం ఆనంద్, శ్రీరాములు, అనంతం, శ్రీనివాస్, కుమార్ తదితరులున్నారు.

భారీ వర్షాలకు ఫరూఖ్‌నగర్ శివారులో గల మామిడికుంట కట్టపై నుంచి వరద నీరు పోవడంతో గండి పడింది. దాంతో షాద్‌నగర్ నుంచి బొబ్బిలిచెరువు మీదుగా రాసుమల్లెగూడెంకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈమేరకు మంగళవారం బక్కని నర్సింహులు, టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అధికారులు గండిని వెంటనే పూడ్చాలని ఆయన కోరారు.

## ప్రజారోగ్యానికి హానిచేస్తున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలి

చేవెళ్ల, డిసెంబర్ 8: ప్రజారోగ్యానికి హాని కల్గిస్తున్న మెరైన్ ఫుడ్స్ అం డ్ ఫీడ్స్ కంపెనీపై సత్వర చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.

అంతారం పరిధిలో ఉన్న మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ కంపెనీని గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. మాస్క్ వేసుకు ని కంపెనీలో కలియదిరిగి పరిశీలించా రు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మెరైన్ ఫుడ్ అండ్ ఫీడ్స్ కంపెనీలో ముకుపుటాలదిరే దుర్వాసన వస్తోందన్నారు. ఇది కార్మికులతో పాటు స్థానిక ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇలాంటి కాలుష్య కారక కంపెనీపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కంపెనీతో రైతులకు, ప్రజలకు ఆరోగ్య పరంగా, పర్యావరణ పరంగానూ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఈ ఫ్యాక్టరీని వెంటనే మూసివేయించాల ని గ్రామస్తులు, రైతులు ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేను కోరారు. కంపెనీ విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సత్వరమే చర్యలు తీసుకునేలా చూస్తానని రైతులకు, గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్‌యాదవ్, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

# యువతపై షుగర్, హైబీపీ దాడి




:మహానగర పరిధిలోని అర్బన్, పెరి అర్బన్, శివార్లలోని గ్రామీణ ప్రాంతాల్లో మధుమేహం, అధిక రక్తపోటు దాడి చేస్తున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. 40 శాతం మందిలో మధుమేహం నియంత్రణలో లేనట్లు గుర్తించారు. ఈ ఏడాది జనవరి నుంచి రంగారెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో 10,400 మందిపై నగరానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వాలంటీర్లు ఇపరీక్షలు చేయగా.. గ్రామీణంలో 2,649 మంది మధుమేహం, అధిక రక్తపోటుతో.. నగరంలో 10 అర్బన్, పెరి అర్బన్ ప్రాంతాల్లో పరీక్షలు చేయగా..2570 మంది ఈ రెండు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు హెచ్‌హెచ్‌ఎఫ్ తెలిపింది.ఎక్కడెక్కడ సేకరణ చేశారంటే..నగరంలో హకీంపేట్, వాది-ఇ-మహమూద్, కిషన్‌బాగ్, కాలాపత్తర్, హసన్‌నగర్, జల్‌పల్లి, బాలాపూర్, షహీన్‌నగర్, పహాడీషరీఫ్, వెంకటాపురంతోపాటు మహేశ్వరం, నాగారం, కందుకూరు, ముచ్చెర్ల తదితర శివారు గ్రామాల్లో శాంపిళ్లు సేకరించారు.30-50 వయసు వారిలో.. గ్రామీణ యువతతో పోల్చితే అర్బన్‌లో 50 శాతం మంది ఎక్కువగా బీపీ, షుగర్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అధ్యయనంలో గుర్తించారు. మూత్రపిండాలు, మెదడు, హృద్రోగ సమస్యలకు అధిక రక్తపోటు, మధుమేహమే కారణమవుతాయని వైద్యులు పేర్కొంటున్నారు.మందులు కొనలేక.. ఆసుపత్రుల్లో సరిపడా మందులు ఇవ్వపోవడంతో డబ్బులు పెట్టి కొనలేక కొందరు చికిత్సలు మధ్యలోనే ఆపేస్తున్నారు. దీంతో కొన్నాళ్లకు తీవ్ర అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి.జీవనశైలి మారడంతో.. గ్రామీణ ప్రాంతాల్లో జీవనశైలి మారడం, మద్యపానం, పొగతాగడం తదితర అలవాట్లతో మధుమేహం, అధిక రక్తపోటు సకాలంలో గుర్తించకలేకపోతున్నారు. దాదాపు 40 శాతం మంది మధుమేహ రోగుల్లో హెచ్‌బీఏ1సీ 7.5 ఎంజీ/డీఎల్‌గా ఉండటం ఆందోళన కలిగించే అంశం. సాధారణంగా ఈ స్థాయిలు 4-6 మధ్య ఉండాలని నిపుణులు పేర్కొంటున్నారు.

# చెరువులకు గండ్లు.. తెగిన రోడ్లు

యాలాల/నవాబుపేట డిసెంబర్ 8 : మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, వాగుల్లో వరద నీరు భారీగా చేరింది. ఈక్రమంలో ప్రధాన రోడ్లు ధ్వంసమయ్యాయి. కొన్నచోట్ల రోడ్లు అధ్వాన్న స్థితికి చేరాయి. ప్రధాన రోడ్లపై గుంతలు పడి కంకర తేలి ఉండటంతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. యాలాల మండల పరిధిలోని బాగేపల్లి-తాండూరు ప్రధాన రోడ్డు అధ్వాన స్థితికి చేరింది. పెద్ద గుంతలు ఏర్పడి నీరునిలిచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తాండూరు వెళ్లే మెయిన్‌రోడ్డులో అన్నాసాగర్-కమాల్‌పూర్ గేట్ల మధ్యగల ఆర్అండ్‌బీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అధికారులు రోడ్డు బాగు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



నవాబుపేట మండలంలోని ప్రధాన రోడ్లు గుంతమయంగా మారాయి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్మామిడి ప్రధాన రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది. దోమ మండలంలోని ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారాయి. మండల కేంద్రంతో పాటు అంతర్గత రోడ్ల దుస్థితి అధ్వానంగా మారింది. దోమ నుంచి ఐనాపూర్‌కు వెళ్లే బీటీ రోడ్డుపై గుంతలతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. అదేవిధంగా కొడంగల్-కోస్గి రోడ్డు మార్గంలో కల్వర్టు రోడ్డు తెగిపోవడంతో వరద నీరు భారీగా ప్రవహించింది. కల్వర్టు వద్ద రోడ్డు తెగిపోవడంతో తాండూరు నుంచి మహ బూబ్‌నగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. కొడంగల్ మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాల్లో నీరు చేరడంతో తీరని నష్టం వాటిల్లింది. కాగా, అధికారుల నిర్లక్ష్యంతో వర్షాలకు చెరువులు, కుంటలు తెగిపోయాయి. బొంరాసపేట్ మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు వచ్చే ఏటి కాలువకు రంధ్రం పడటంతో నీరు వృథాగా వెళ్లింది. ఇరిగేషన్ అధికారులకు వివరించినా పట్టించుకోకపోవడంతో జేసీబీ సహాయంతో మరమ్మతులు చేపట్టినట్లు ఆయకట్టు రైతులు తెలిపారు. పోలెపల్లిలో కుంటకు రంధ్ర పడటంతో నీరు వృథాగా వెళ్లింది. దుద్యాలలో కుంటకు రంధ్రం పడటంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు మెరుగు వెంకటయ్య జేసీబీ సాయంతో రంధ్రాన్ని మట్టితో పూడ్చి వేయించారు.

పాక్షికంగా కూలిన మేడ్చల్ పెద్ద చెరువు పాత వంతెన

మేడ్చల్ టౌన్ : మేడ్చల్ పట్టణంలోని పెద్ద చెరువు అలుగు పారే వాగుపై పాత వంతెన ఒక పక్క భాగం పాక్షికంగా కూలిపోయింది. భారీ వర్షాలతో అలుగు ప్రవాహానికి వంతెనకు బీటలువారాయి. మంగళవారం వంతెన కింది భాగంలో పెద్దఎత్తున పెచ్చులూడి పైనుంచి లోపల వైపు పూడ్చుకుపోయి పెద్ద గుంతలా మారింది. వంతెన పైభాగంలో గుంతగా మారటంతో అధికారులు రెండు వైపులా బారికేట్లు ఏర్పాటు చేసి కట్టపై రాకపోకలు నిషేధించారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, శిథిలావస్తకు చేరుకున్న వంతెన దుస్థితిపై 'ఆంధ్రజ్యోతి'లో పలుమార్లు కథనాలు ప్రచురించగా అధికారులు తాత్కాలిక చర్యలతో సరిపెట్టుకున్నారు. అలుగు మరింత ఉధృతంగా ప్రవహిస్తే వంతెన మొత్తం కుప్పకూలే ప్రమాదం లేకపోలేదు. కాగా, జాతీయ రహదారిపై చేపడుతున్న పనుల కారణంగా పట్టణంలో ప్రవేశించే వాహనదారులు చెక్‌పోస్టు నుంచి నేరుగా పెద్ద చెరువు కట్ట మీద నుంచి పట్టణంలోకి ప్రవేస్తున్నారు. దాంతో కట్టపై వాహనాల రాకపోకలు పెరిగి శిథిలావస్థకు చేరిన వంతెన పై నుంచి ఎక్కువ వాహనాలు వెళితే అది కూలే స్థితికి చేరుకుంటుందని స్థానికులు వాపోతున్నారు. కాగా, వంతెన కూలుతున్న విషయం తెలుసుకున్న ఇరిగేషన్ శాఖ ఏఈ నిఖిత వంతెన వద్దకు చేరుకుని పరిస్థితులను సమీక్షించి కట్టపై రాకపోకలను నిలిపి వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కూలిన జుంటివాగు చెక్‌డ్యాం సైడ్‌వాల్

తాండూరు రూరల్ : భారీ వర్షాలకు మండల పరిధిలోని గోనూరు శివారులో గల జుంటివాగు చెక్ డ్యాం సైడ్‌వాల్ 80శాతం కూలిపోయింది. తూముకు షట్టర్ లేకపోవడంతో నీరంతా కిందికి వృథాగా పోతోంది. మరోపక్క చెక్‌డ్యాం గోడ శి?థిలావస్థకు చేరి వర్షాలకు కూలిపోయింది. దాంతో ఆ ప్రాతంలో నీరు నిలిచే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు. ఇదే స్థాయిలో వర్షాలు కురిస్తే నీరంతా గోనూరు గ్రామంలోకి చేరే ప్రమాదం ఉందని గ్రామస్తులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీఆర్ఎస్ హయాంలో ఈ చెక్ డ్యాం మరమ్మతులకు రూ.40లక్షల వరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇరిగేషన్ అధికారులు నామమాత్రంగా పనులు చేసి బిల్లులు తీసుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పను ల్లో నాణ్యత లేకపోవడంతో భారీ వర్షానికి చెక్‌డ్యాం పక్కగోడ పూర్తిగా కూలిపోయిందని, ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

భారత శక్తి
సోమవారం, 9 డిసెంబర్ 2024

# ఆసక్తి పెంచుతున్న ప్రశాంత్ వర్మ..



నందమూరి నట వారసుడు మోక్షజ్ఞ (సినీరంగ ప్రవేశం కోసం ఎంతోమంది అభిమానులు ఎదురుచూస్తున్నారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇప్పుడు వారి ఆసక్తిని మరింత పెంచుతున్నారు. 'సింబా ఈజ్ కమింగ్' అంటూ వరుస పోస్టులు పెడుతున్నారు.

రెండు రోజుల క్రితం ఒక సింహం తన పిల్లను చూపుతోన్న ఫొటో పెట్టిన ప్రశాంత్ వర్మ 'నా యూనివర్స్ నుంచి త్వరలోనే ఓ కొత్త తేజస్సు రానుంది' అని రాశారు. దీనికి 'సింబా ఈజ్ కమింగ్' అనే హ్యాష్‌ట్యాగ్ పెట్టారు. దీనితో మోక్షజ్ఞ కోసమే ఈ పోస్ట్ పెట్టారంటూ నందమూరి అభిమానులు ఆనందపడ్డారు. తాజాగా మరో పోస్ట్‌తో వారిలో ఆనందాన్ని రెట్టింపు చేశారు. 'వారసత్వాన్ని ముందుకుతీసుకెళ్లే అద్భుత క్షణం' అంటూ మరో పోస్ట్ పెట్టారు. రేపు ఉదయం 10.36కు దీనికి నంబంధించిన మరిన్ని వివరాలు చెబుతానని పేర్కొన్నారు. దీంతో రేపు మోక్షజ్ఞను చూడనున్నామంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రెండో ప్రాజెక్ట్‌గా మోక్షజ్ఞ సినిమా రానున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. మరి ప్రశాంత్ వర్మ ఇదే విషయాన్ని చెబుతారో, లేదో తెలియాలంటే రేపటివరకు ఆగాల్సిందే.

తన సినిమాటిక్ యూనివర్స్‌కు నంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఏడాదికి ఒక సినిమా కచ్చితంగా విడుదల చేస్తానని ఆయన చెప్పారు. జై హనుమాన్ కంటే ముందు 'అధీర', 'మహాకాళి' సిద్ధంగా ఉన్నాయని ప్రశాంత్ వర్మ (%ూతీఖుఖత్ష్ర ఎతీఖుఖు%) ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇప్పుడు ఈ రెండింటిలో ఒక సినిమాలో మోక్షజ్ఞ కనిపిస్తాడా అని కూడా కొందరు భావిస్తున్నారు. ఇటీవలే 'హనుమాన్'తో సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న ఈ టాలెంటెడ్ దర్శకుడు ఈ యూనివర్స్‌లో రెండో కథను ఏ నేపథ్యంలో సిద్ధం చేశారు అని అందరిలోను ఆసక్తి నెలకొంది. మరోవైపు రెండో సినిమా గురించి చెబుతూ 'సింబా ఈజ్ కమింగ్' అనే హ్యాష్ ట్యాగ్ పెట్టడంతో మోక్షజ్ఞను ఎంత పవర్‌ఫుల్‌గా చూపిస్తారో అని చర్చ మొదలైంది.

# ఆ రోజు భయంతో నాకు చెమటలు పట్టాయి: మిస్ వరల్డ్ రోజులు గుర్తుచేసుకున్న ప్రియాంక




2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకొని స్టార్‌గా ఎదిగారు నటి ప్రియాంక చోప్రా తాజాగా ఆ రోజులను మరోసారి గుర్తుచేసుకున్నారు. లండన్‌లోని ఎరీనాలో తన భర్త, గాయకుడు నిక్ కచేరీకి వెళ్లిన ప్రియాంక.. అదే వేదికపై తాను మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నట్లు చెప్పారు.

'2000 సంవత్సరాన్ని, ఈ వేదికను నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. అప్పట్లో దీన్ని మిలీనియం డోమ్ అని పిలిచేవారు. నాకు 18 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మిస్ వరల్డ్ పోటీలో పాల్గొన్నాను. ఆ పోటీలో గెలవడం కోసం ఎంతో ఉత్సాహంగా, ఉద్వేగభరితంగా నావంతు ప్రయత్నం చేశాను. ఆ ఏడాది నవంబర్ 30 నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకం. అందమైన డ్రెస్, హీల్స్ వేసుకున్నాను. భయానికి నాకు చెమటలు పట్టాయి. శరీరంలోని ప్రతి నరంలోనూ టెన్షనే. మరోవైపు ఆ దుస్తులు ధరించడం సౌకర్యంగా అనిపించలేదు. అవి ఎక్కడ జారిపోతాయోనని అనిపించింది. అందుకే వాటిని పట్టుకుంటూ నమస్తే చేశాను. మీరు గూగుల్లో ఆ ఫొటోలు చూస్తే.. నేను కృతజ్ఞతతో నమస్కారం చేస్తున్నట్లు ఉంటాయి. కానీ, నా దుస్తులు జారిపోకుండా కాపాడుకోవడం ఆ నమస్తే వెనక ఉన్న రహస్యం' అంటూ అప్పటి రోజులను గుర్తుచేసుకున్నారు.

ఇప్పుడు 24 ఏళ్ల తర్వాత తన భర్త, కుమార్తెతో ఆ వేదికకు రావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రియాంక అన్నారు. కచేరీకి సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు. ప్రస్తుతం ప్రియాంక 'సిటాడెల్ సీజన్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తాజాగా ఆ సెట్స్ వీడియోను ఆమె పంచుకున్నారు.

# మహేశ్‌బాబు లేదా ప్రభాస్.. కరీనాకపూర్ ఏ హీరో చిత్రానికి సైన్ చేశారు..?







సినీ పరిశ్రమలో దాదాపు 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు నటి కరీనా కపూర్ . కెరీర్ ఆరంభం నుంచి బాలీవుడ్‌లోనే ఉన్న ఆమె ప్రస్తుతం దక్షిణాది సినిమాల్లోనూ నటించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ కోసం సైన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ చిత్ర పరిశ్రమలో మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఓ ప్రతిష్ఠాత్మక మూవీలో కరీనాకపూర్ భాగమయ్యారంటూ బీటౌన్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈనేపథ్యంలోనే ప్రభాస్ 'స్పిరిట్' మహేశ్ బాబు, రాజమౌళి ( ప్రాజెక్టులు తెరపైకి వచ్చాయి. ఆ రెండు చిత్రాల్లో ఒక దాని కోసం ఆమె సైన్ చేశారని టాక్.

ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా ( తెరకెక్కించనున్న భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్' . సుమారు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో యాక్షన్ డ్రామాగా సిద్ధం కానుంది. ప్రభాస్ తొలిసారి పోలీస్ పాత్రలో అలరించనున్నారు. ఈ ఏడాది చివరిలో ఈ సినిమా షూటింగ్ మొదలుపెట్టే అవకాశం ఉంది. 2026లో విడుదల కానుంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా కరీనాకపూర్ కనిపించనున్నారని.. విలన్‌గా ఆమె భర్త, నటుడు సైఫ్ అలీఖాన్ నటించనున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈమేరకు చర్చలు జరిగాయని సమాచారం. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి ( దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా దీనిని సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఇది సెట్స్ పైకి వెళ్లనుంది. 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ చిత్రంలో కరీనాకపూర్ నటించనున్నారని.. ఇప్పటికే చిత్రబృందం ఆమెను సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. రాజమౌళి సినిమా కావడంతో కరీనా కూడా వెంటనే ఓకే చెప్పారని టాక్. ఈ వార్తలపై నటి టీమ్ నుంచి ఏ విధమైన స్పందన రాలేదు.

# ఆరోజు చిరంజీవి గన్‌తో వాళ్లను బెదిరించారు: మెగాస్టార్ రియల్ హీరో అని చెప్పిన సుహాసిని



: ఇండస్ట్రీలోని బెస్ట్ ఫ్రెండ్స్ లిస్ట్‌లో చిరంజీవి-సుహాసిని మొదటి స్థానంలోనే ఉంటారు. 1980 - 1990ల్లో వీళ్లిద్దరూ ఎన్నో సినిమాలతో అలరించారు. తాజాగా మెగాస్టార్‌ను ) సుహాసిని ప్రశంసించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో వీడియో కాల్‌లో చిరుతో మాట్లాడుతున్న సుహాసిని (వాళ్ల సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఓ సంఘటనను ఆయనకు గుర్తుచేశారు.

'చిరంజీవి నా హీరో. అందరికీ ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. ఒకసారి వేం షూటింగ్ కోసం కేరళలోని ఓ ప్రాంతానికి వెళ్లాం. ముందు కారులో చిరంజీవి వెళ్తున్నారు. వెనక కారులో నేను, డ్యాన్స్ మాస్టర్, హెయిర్ డ్రెస్సర్ ఉన్నాం. అనుకోకుండా కొందరు తాగుబోతులు మా కారును వెంబడించారు. కారుపై బీరు బాటిల్స్ వేశారు. ఇది చూసిన చిరంజీవి.. వెంటనే తన కారు దిగి వాళ్లను గన్‌తో బెదిరించారు. దీంతో వాళ్లంతా పారిపోయారు. హీరోయిజం అంటే కెమెరా ముందే కాదు.. రియల్ లైఫ్‌లో కూడా అలానే ఉండడం' అంటూ చిరుపై ప్రశంసలు కురిపించారు. 'ఈ సంఘటన మీకు గుర్తుందా' అని చిరంజీవిని సుహాసిని అడగ్గా.. 'గుర్తుంది. వాళ్లు మిమ్మల్ని వెంబడించడం అనూహ్య పరిణామం' అని మెగాస్టార్ చెప్పారు. ప్రస్తుతం ఈ వీడియోను చిరు అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ వీడియో ఎప్పటిది.. పూర్తి వీడియోను షేర్ చేయండి అని మరికొందరు కామెంట్స్‌లో అడుగుతున్నారు.

చిరంజీవి- సుహాసిని మొదట 'మగమహారాజు' సినిమాలో కలిసి నటించారు. ఆ తర్వాత 'ఛాలెంజ్', 'చంటబ్బాయ్', 'రాక్షసుడు', 'మంచిదొంగ', 'ఆరాధన' వంటి హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు. వీళ్లిద్దరూ కలిసి నటించిన ఎన్నో సినిమాల్లోని పాటలు ఇప్పటికీ సోషల్ మీడియా ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇన్‌స్టా రీల్స్‌లో కనిపిస్తూనే ఉన్నాయి.

# రొమాంటిక్ ఫొటోలు షేర్ చేసిన నయనతార..



తన భర్త, దర్శకుడు విఘ్నేశ్ శివన్ ( పుట్టినరోజును పురస్కరించుకొని నటి నయనతార ) తాజాగా కొన్ని స్పెషల్ ఫొటోలు షేర్ చేశారు. ఇందులో ఆమె ఆయన్ని ముద్దు పెట్టుకుంటూ కనిపించారు. "హ్యాపీ బర్త్‌డే మై ఎవ్రీథింగ్. నేను నిన్ను ఎంతలా ప్రేమిస్తున్నానో చెప్పడానికి మాటలు సరిపోవు. నువ్వు కన్న కలలు నిజం అయ్యేలా దేవుడు నిన్ను దీవించాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. క్యూట్ కపుల్ అని పలువురు అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

'నేనూ రౌడీనే' సినిమా కోసం తొలిసారి కలిసి వర్క్ చేశారు నయనతార, విఘ్నేశ్ శివన్. ఆ సినిమా చిత్రీకరణలోనే వీరి మధ్య స్నేహం కుదిరింది. సుమారు ఏడేళ్లపాటు ప్రేమించుకున్నారు. పెద్దల అంగీకారంతో 2022లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. సరోగసి పద్ధతిలో ఇద్దరు మగ పిల్లలకు తల్లిదండ్రులయ్యారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. విఘ్నేశ్ శివన్ ప్రస్తుతం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'అన్నపూరణి' సినిమాకు గాను నయనతార ( ఉత్తమ నటిగా ఇటీవల సైమా అవార్డును సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె 'టెస్ట్', 'డియర్ స్టూడెంట్స్', 'తన్ని ఒరువన్ 2' చిత్రాలతో బిజీగా ఉన్నారు.

# సినిమాల కంటే ఓటీటీలకే సెన్సార్ అవసరం




ప్రముఖ బాలీవుడ్ నటి కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' చిత్రం వివాదాల్లో చిక్కుకోవడంతో విడుదల వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీంతో ముంబయిలో తనకున్న విలువైన బంగ్లాని అమ్మేసిందంటూ వార్తలొచ్చాయి. దీనిపై కంగన స్పందించింది. "నా వ్యక్తిగత ఆస్తిని ఈ సినిమాపై పెట్టాను. కానీ ఈ సినిమా విడుదల వాయిదా పడింది. దీంతో బంగ్లాని అమ్మక తప్పలేదు"అని చెప్పింది. ఓ మతం మనోభావాలు దెబ్బతీసేలా ఉందంటూ సెన్సార్ బోర్డుకి ఫిర్యాదులు రావడంతో సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో సినిమా వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే కంగన మాట్లాడుతూ "సినిమాల కంటే సెన్సార్ బోర్డు అవసరం ఓటీటీ వేదికలకే ఎక్కువ ఉంది. డబ్బు చెల్లిస్తే ఎలాంటి కంటెంట్‌కు అయినా యాక్సిస్ ఇస్తారు. అందులో పిల్లలు ఏం చూస్తున్నారనేదే భయమేస్తుంది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఈ విషయం పై నేను మాట్లాడాను' అని కంగన అన్నారు.

# ఆల్టో కే10, ఎస్-ప్రెసో ధరల తగ్గింపు

దిల్లీ: ఆల్టో కే10, ఎస్-ప్రెసో మోడళ్లలోని కొన్ని వేరియంట్ల ధరలను తగ్గించినట్లు మారుతీ సుజుకీ ( ఇండియా సోమవారం వెల్లడించింది. కొత్త ధరలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది.

ఎస్-ప్రెసో పెట్రోల్ వేరియంట్ ధరను రూ.2,000 తగ్గించినట్లు మారుతీ సుజుకీ (ఇండియా తెలిపింది. కే10 పెట్రోల్ వెర్షన్ ధరను రూ.6,500 తగ్గించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఆల్టో కే10 ధర రూ.3.99 లక్షల వద్ద ప్రారంభమై రూ.5.96 లక్షల వరకు ఉంది. ఎస్-ప్రెసో ధర రూ.4.26 లక్షల నుంచి రూ.6.11 లక్షల (ఎక్స్‌షోరూం, దిల్లీ) మధ్య కొనసాగుతోంది.



మారుతీ సుజుకీలో ఆల్టో, ఎస్-ప్రెసోతో కూడిన మినీ కార్ల సెగ్మెంట్ విక్రయాలు ఆగస్టులో 10,648 యూనిట్లుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది ఈ సంఖ్య 12,209గా ఉంది.

# స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ కూడా యూపీఐతోనే..

ప్రస్తుతం మనం ఏదైనా ఐపీఓకు దరఖాస్తు చేస్తే యూపీఐ ద్వారా మన ఖాతాలో నగదును బ్లాక్ చేస్తున్నారు. ఒక్కసారి కేటాయింపులు జరిగితేనే ఆ డబ్బులను ఖాతా నుంచి మినహాయిస్తున్నారు. లేదంటే ఖాతాలో బ్లాక్ చేసిన మొత్తం రిలీజ్ అవుతోంది. దీనిని జనవరి 2019లోనే సెబీ అమల్లోకి తీసుకొచ్చింది.





ఇది పబ్లిక్ ఇష్యూలు అంటే ప్రాథమిక మార్కెట్ వరకు ఇప్పటి పరిస్థితి.

ఇదే తరహాలో సెకండరీ మార్కెట్లోనూ యూపీఐ బ్లాక్ మెకానిజం(అస్బా తరహా సదుపాయం)ను తప్పనిసరిగా అర్హతగల స్టాక్ బ్రోకర్లు(క్యూఎస్‌బీలు) అందరూ తమ క్లయింట్లకు అందించాలని సెబీ ప్రతిపాదిస్తోంది.

ఎలా పనిచేస్తుందంటే: 2024 జనవరిలోనే ఈ యూపీఐ(యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) బ్లాక్ మెకానిజాన్ని సెబీ ఆవిష్కరించింది. దీని కింద క్లయింట్లు సెకండరీ మార్కెట్లో ట్రేడింగ్‌ను యూపీఐ ఆధారిత బ్లాక్ మెకానిజంతో చేయొచ్చు. అంటే మీరు ట్రేడింగ్ చేస్తున్న జెరోధా, అప్‌స్టాక్స్, గ్రో వంటి ప్లాట్‌ఫారాలకు నిధులను బదిలీ చేసే బదులు సొంత ఖాతాలోనే బ్లాక్ చేసిన మొత్తంతో ట్రేడింగ్ చేయొచ్చన్నమాట. అయితే ఈ సదుపాయాన్ని క్లయింట్లకు అందించడం ఇప్పటిదాకా ఆప్షనల్‌గా ఉంది. తాజా ప్రతిపాదన ద్వారా దీనిని తప్పనిసరి చేయాలని సెబీ భావిస్తోంది.

ఏమిటి ప్రయోజనాలు..

ఈ వ్యవస్థ వల్ల క్లయింట్ల నిధులు, షేర్లకు విస్తృత స్థాయి రక్షణ లభిస్తుందని సెబీ తన చర్చాపత్రంలో పేర్కొంది. మదుపర్లు/క్లయింట్లకు సెకండరీ మార్కెట్లో ట్రేడింగ్‌ను తమ సొంత బ్యాంకు ఖాతాలో బ్లాక్ చేసిన నిధుల ఆధారంగా చేసే అవకాశం లభిస్తుంది. తద్వారా స్టాక్ బ్రోకర్‌కు నిధులు బదిలీ చేసే బాధ తప్పుతుంది. క్లయింట్లకు, క్లియరింగ్ కార్పొరేషన్(సీసీ)కు మధ్య సెటిల్‌మెంట్ నేరుగా జరుగుతుంది. అన్నిటికంటే ముఖ్యంగా మదుపర్ల డబ్బులను బ్రోకర్లు దుర్వినియోగం చేయడానికి వీలుండదు. ఇంకా..

ట్రేడింగ్ సభ్యుడు/బ్రోకర్ ఎగవేతకు పాల్పడ్డా.. నిధులు లేదా షేర్లు తక్షణం వెనక్కి వేయడానికి వీలుంటుంది. ఇది అదనపు భద్రతను కల్పించినట్లు అవుతుంది.

క్లయింట్లు తమకు సేవలందిస్తున్న బ్రోకర్ నుంచి మరో బ్రోకర్‌కు మారడానికి(పోర్టింగ్) కూడా సులువుగా ఉంటుంది.

సేవింగ్స్ ఖాతాలో బ్లాక్ అయిన మొత్తంపై మదుపరికి వడ్డీ కూడా లభిస్తుంది.

యూపీఐ వ్యవస్థ తట్టుకోగలదా..

ప్రస్తుతం నగదు విభాగంలో దాదాపు 6.51 కోట్ల మంది క్లయింట్లు ఉన్నారు. ఒక వేళ వీరంతా యూపీఐ బ్లాక్ మెకానిజానికి మారితే యూపీఐ వ్యవస్థకు ఈ లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు తగిన సామర్థ్యం ఉంటుందా? అన్న ప్రశ్న తలెత్తవచ్చు. అయితే ప్రస్తుతం యూపీఐ నిర్వహిస్తున్న లావాదేవీల్లో ఇపుడు వీరూ చేరితే అదనంగా నిర్వహించాల్సిన లావాదేవీల సంఖ్య అందులో 0.67 శాతానికి మాత్రమే సమానంగా ఉంటుందని సెబీ అంచనా వేసింది. కాబట్టి ఎటువంటి ఇబ్బందుల్లేకుండా లావాదేవీల నిర్వహణకు వీలవుతుందని చెబుతోంది. ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం కోసం ఇప్పటికే సీసీలు, ఎన్‌పీసీఐ, ట్రేడింగ్ సభ్యులు, బ్యాంకులతో విస్తృత స్థాయిలో మార్కెట్ నియంత్రణాధికార సంస్థ చర్చలను చేట్టింది. సదుపాయాన్ని అమలు చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులపైనా మాట్లాడింది. సెప్టెంబరు 12లోగా ఈ ప్రతిపాదనలపై ప్రజలు తమ స్పందనలను తెలపవచ్చు.

# విజయవాడ - బెంగళూరుకు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం

%ముంబయి: పలు కొత్త మార్గాల్లో విమాన సర్వీసులను ప్రారంభించినట్లు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తెలిపింది. కొత్త మార్గాల్లో విజయవాడ- బెంగళూరు, హైదరాబాద్- గువాహటి, బెంగళూరు- ఇండౌర్ ఉన్నాయి. అగర్తలా నుంచి గువాహటి, కోల్‌కతాలకు కూడా విమాన సేవలను సంస్థ ప్రారంభించింది. అగర్తలా నుంచి వారానికి 14 విమాన సర్వీసులను కంపెనీ నిర్వహించనుంది.

75 నిమిషాల్లో జాఫ్నాకు: ఇండిగో

చెన్నై నుంచి శ్రీలంకలోని జాఫ్నాకు రోజువారీ విమాన సర్వీసులను ఇండిగో ఆదివారం ప్రారంభించింది. నేరుగా విమాన సర్వీస్ కావడం వల్ల చెన్నై నుంచి జాఫ్నాకు ప్రయాణ సమయం 75 నిమిషాలకు తగ్గుతుందని కంపెనీ తెలిపింది.





# బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపీఓ 9 నుంచి

దిల్లీ: బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ఈ నెల 9 నుంచి ప్రారంభం కాబోతోంది. ఈ ఇష్యూ ద్వారా రూ.6,560 కోట్ల నిధుల్ని సమీకరించాలన్నది సంస్థ ప్రణాళిక. యాంకర్ మదుపర్లు బిడ్లు దాఖలు చేయడానికి ఈ నెల 6న అవకాశం కల్పించారు. సాధారణ మదుపర్లు 9-11 తేదీల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు. ఈ ఐపీఓలో భాగంగా రూ.3,560 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లను సంస్థ జారీ చేస్తుంది. రూ.3,000 కోట్ల విలువైన షేర్లను మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్ ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో విక్రయించనుంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిబంధనలకు అనుగుణంగా 2025 సెప్టెంబరులోపు అప్పర్ లేయర్ బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు) స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు కావాల్సి ఉన్నందునే, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపీఓకు వస్తోంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, బ్యాంక్ ఆఫ్ అమెరికా సెక్యూరిటీస్ ఇండియా, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, గోల్డ్‌మ్యాన్ శాక్స్ (ఇండియా) సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, జేఎం ఫైనాన్షియల్‌లు ఈ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

2023-24లో ఈ సంస్థ రూ.1,731 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2022-23 లాభం రూ.1,258 కోట్లతో పోలిస్తే ఇది 38% ఎక్కువ.

# గూగుల్, యాపిల్‌కు షాకిచ్చిన జియో.. క్లౌడ్ స్టోరేజీ ధరలు తగ్గేనా?

జియో యూజర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించారు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ. దీపావళి నుంచి 100 జీబీ వరకూ క్లౌడ్ స్టోరేజీని వెల్‌కమ్ ఆఫర్ కింద ఉచితంగా అందించనున్నట్లు



వెల్లడించారు. దీంతో ఈ విభాగంలో కీలకంగా ఉన్న గూగుల్, యాపిల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయ్యిందని విశ్లేషకులు పేర్కొన్నారు. జియో ఎంట్రీతో క్లౌడ్ స్టోరేజ్ విభాగంలో గూగుల్ (, యాపిల్ తమ సేవల ధరలు తగ్గించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఆండ్రాయిడ్, యాపిల్ యూజర్లు స్టోరేజీ సమస్యను ఎదుర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా ఆండ్రాయిడ్ యూజర్లలో అధిక మంది గూగుల్ ఉచితంగా అందిస్తున్న 15జీబీ డేటా పరిమితికి చేరువయ్యారు. దీంతో వారు అదనపు స్టోరేజీ కోసం గూగుల్ వన్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రస్తుతం గూగుల్ వన్ 100జీబీ స్టోరేజీ ధర నెలకు రూ.130 ఉండగా.. ఐ క్లౌడ్ 50జీబీ స్టోరేజీ ధర రూ.75గా ఛార్జ్ వసూలు చేస్తోంది.

20 ఏళ్లకే కోటీశ్వరుడినయ్యా.. అంతలోనే అన్నీ కోల్పోయా

ఈ నేపథ్యంలో రిలయన్స్ 47వ వార్షిక సాధారణ సమావేశంలో అంబానీ క్లౌడ్ సేవల గురించి ప్రస్తావించారు. ‘‘ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్ల వంటి డిజిటల్ కంటెంట్‌ను జియో యూజర్లు భద్రంగా దాచుకునేలా జియో క్లౌడ్ స్టోరేజీని తీసుకురాబోతున్నాం. వెల్‌కమ్ ఆఫర్ కింద 100జీబీ క్లౌడ్ స్టోరేజీని ఉచితంగా అందించనున్నాం. ఇంకా ఎక్కువ క్లౌడ్ స్టోరేజీని కావాలనుకునే వాళ్లకి అందుబాటు ధరల్లోనే అందిస్తాం” అని ముకేశ్ అంబానీ పేర్కొన్నారు.

రైడ్ అగ్రిగేటర్ అయిన ఓలా క్యాబ్స్ తొలుత మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవల నుంచి వైదొలిగింది. తర్వాత గూగుల్ మ్యాప్స్ నుంచి నిష్క్రమించింది. తాజాగా సొంతంగా తీసుకొచ్చిన ఓలా మ్యాప్స్‌కు మళ్లింది. దీంతో ఏటా రూ.100 కోట్లు ఆదా అయినట్లు ఓలా సీఈఓ భవీశ్ అగర్వాల్ స్పష్టం చేశారు. దీంతో గూగుల్ మ్యాప్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇండియాలోని డెవలర్ల కోసం గూగుల్ మ్యాప్స్ గతంలో ఎన్నడూ లేనంతగా ధరలను 70శాతం తగ్గించింది. ఓలా, మ్యాప్ మై ఇండియా వంటి సంస్థలు బిగ్ టెక్ కంపెనీలకు సవాలు విసురుతున్న వేళ జియో ప్రకటన వెలువడింది. పోటీ నెలకొన్న వేళ క్లౌడ్ స్టోరేజీ ధరలను ఆయా కంపెనీలు తగ్గించే అవకాశం ఉందన్న విశ్లేషణలు వినవస్తున్నాయి.

# గాలా ప్రెసిషన్ ఐపీఓ.. నిమిషాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్

దిల్లీ: గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ ఐపీఓకు అనూహ్య స్పందన లభించింది. నేడు ప్రారంభమైన నిమిషాల్లోనే షేర్లన్నీ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. 22.24 లక్షల షేర్లు పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉండగా.. ఉదయం 11.21 గంటలకే 47.77 లక్షల షేర్లకు (2.15 రెట్లు) బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ సెగ్మెంట్‌లో 3.15 రెట్లు, సంస్థాగతేతర మదుపర్ల విభాగంలో 2.54 రెట్ల షేర్లకు దరఖాస్తులు లభించాయి. సెప్టెంబరు 4 వరకు సబ్‌స్క్రిప్షన్ కొనసాగనుంది.





గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ తమ ఐపీఓ ధరను రూ.503-529గా నిర్ణయించింది. రిటైల్ మదుపర్లు రూ.14,812తో కనీసం 28 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. గరిష్ఠ ధర వద్ద మొత్తం రూ.168 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఐపీఓ (%ఖూ%)లో రూ.135.34 కోట్లు విలువ చేసే 25.58 లక్షల కొత్త షేర్లతో పాటు రూ.32.58 కోట్లు విలువ చేసే షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను తమిళనాడులో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటు, కొత్త పరికరాల కొనుగోలు, రుణ చెల్లింపులు వంటి వాటికి వినియోగిస్తామని కంపెనీ వెల్లడించింది. మరికొన్ని నిధులను కార్పొరేట్ అవసరాలకు కూడా వాడతామని చెప్పింది.

గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ డిస్క్ అండ్ స్ట్రిప్ స్ప్రింగ్స్ బీ కాయిల్ అండ్ స్పైరల్ స్ప్రింగ్స్ స్పెషల్ ఫాస్టెనింగ్ సొల్యూషన్ (%వాఖీ%) వంటి టెక్నికల్ స్ప్రింగులకు సంబంధించిన ప్రెసిషన్ పరికరాలను తయారుచేస్తుంటుంది. కంపెనీ తమ ఉత్పత్తులను ‘ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్’ కంపెనీలు, టైర్-1, ఛానెల్ పార్ట్‌నర్లకు అందజేస్తుంటుంది. విండ్ టర్బైన్, హైడ్రోపవర్ ప్లాంట్లు సహా విద్యుత్తు, మౌలిక, సాధారణ ఇంజినీరింగ్, వాహన, రైల్వే రంగాల్లో ఉపయోగించే ఎక్విప్‌మెంట్లలో ఈ కంపెనీ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. పీఎల్ క్యాపిటల్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్.. ఈ ఐపీఓ కి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.

# పసుపు దిద్దుబాటు

పసిడి పసిడి అక్టోబరు కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో చలిస్తే రూ.72,096 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.72,542బీ రూ.72,833 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ రూ.71,359 దిగువన చలిస్తే రూ.71,068బీ రూ.70,622 వరకు దిద్దుబాటు కావచ్చు. రూ.72,096 ఎగువన షార్ట్ సెల్ పొజిషన్లకు దూరంగా ఉండాలి.



వెండి

వెండి డిసెంబరు కాంట్రాక్టు కిందకు వస్తే రూ.83,905 వద్ద మద్దతు లభించొచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.82,563బీ రూ.80,124కు దిగిరావచ్చు. ఒకవేళ పైకి వెళితే రూ.87,686 వద్ద నిరోధం ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ స్థాయిని మించితే రూ.90,125బీ రూ.91,467 వరకు రాణించొచ్చు.

ప్రాథమిక లోహాలు

రాగి సెప్టెంబరు కాంట్రాక్టు రూ. 801.50 కంటే దిగువన కదలాడకుంటే సానుకూల ధోరణికి అవకాశముంది. ఈ స్థాయి దిగితే మాత్రం రూ.797.55 వద్ద మద్దతు లభించొచ్చు. దీనిని కూడా కోల్పోతే రూ.789.05బీ రూ.777.65కు పడిపోవచ్చు.

సీసం సెప్టెంబరు కాంట్రాక్టు రూ.184.25 కంటే దిగువన కదలాడకుంటే రాణించేందుకు ఆస్కారం ఉంటుంది. అయితే రూ.188.45 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయినీ అధిగమిస్తే రూ.191.10బీ రూ.192.65 వరకు పెరగొచ్చు. ఒకవేళ రూ.184.25 కంటే కిందకు వస్తే రూ.182.70బీ రూ.180.05కు చేరొచ్చు.

జింక్ సెప్టెంబరు కాంట్రాక్టు రూ.268 కంటే దిగువన కదలాడితే ప్రతికూల ధోరణికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా రూ.269 ఎగువన చలిస్తే సానుకూలంగా కదలాడొచ్చు.

అల్యూమినియం సెప్టెంబరు కాంట్రాక్టు రూ.220.90 కంటే కిందకు వస్తే రూ.216.55బీ రూ.207.95 వరకు దిద్దుబాటు కావచ్చు. ఒకవేళ రూ.233.85 స్థాయిని మించితే రూ.242.45బీ రూ.246.85 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

ఇంధన రంగం

ముడి చమురు సెప్టెంబరు కాంట్రాక్టు రూ.6,080 కంటే దిగువన కదలాడితే రూ.5,959బీ రూ.5,741కు చేరొచ్చు. సానుకూల ధోరణిలో చలిస్తే రూ.6,419 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. దీనిని అధిగమిస్తే రూ.6,637బీ రూ.6,758 వరకు పెరగొచ్చు.

# పాకిస్థాన్‌పై బౌల్ అవుట్ గుర్తుందా?.. అపురూప సన్నివేశానికి నేటితో 17 ఏళ్లు




2007లో జరిగిన మొట్టమొదటి టీ20 ప్రపంచకప్‌ను ధోనీ సారథ్యంలో టీమ్‌ఇండియా సొంతం చేసుకుంది. ఈ టోర్నీలో భారత్‌కు ఎన్నో మధుర జ్ఞాపకాలున్నాయి. ఇందులో ఇంగ్లాండ్‌పై యువరాజ్ సింగ్ ఒకే ఓవర్‌లో ఆరు సిక్స్‌లు బాదడం భారత అభిమానుల కళ్ల ముందు ఇప్పటికీ కదలాడుతుంటుంది. అయితే, పాకిస్థాన్ తో లీగ్ దశలో జరిగిన మ్యాచ్‌లో బౌల్ అవుట్ టోర్నీకే హైలైట్. రెండు జట్లు నిర్ణీత 20 ఓవర్లలో 141 పరుగులే చేశాయి. దీంతో మ్యాచ్ ఫలితం తేల్చడానికి బౌల్ అవుట్ నిర్వహించారు. ఇందులో టీమ్‌ఇండియా 3-0 తేడాతో పాక్‌పై గెలిచి సూపర్-8కి అర్హత సాధించింది. ఈ అపురూప సన్నివేశం చోటు చేసుకుని నేటికి 17 ఏళ్లు అవుతోంది. భారత్ తరఫున వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్, రాబిన్ ఉతప్ప విజయవంతంగా బౌల్ అవుట్ చేశారు. పాక్ బౌలర్లు యాసిర్ అరాఫత్, ఉమర్ గుల్, షాహిద్ అఫ్రిదిలలో ఒక్కరూ కూడా బౌల్ అవుట్‌లో సక్సెస్ కాలేదు.

జోహెన్నస్‌బర్గ్ వేదికగా జరిగిన ఫైనల్‌లోనూ దాయాదుల మధ్యే పోరు జరిగింది. తొలుత గౌతమ్ గంభీర్ (75బీ 54 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), రోహిత్ శర్మ (30బీ 16 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో టీమ్‌ఇండియా 157/5 స్కోరు చేసింది. లక్ష్యఛేదనలో పాక్ 152 పరుగులకు ఆలౌటైంది. జోగిందర్ శర్మ వేసిన ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఆఖరి నాలుగు బంతులకు కేవలం ఆరు పరుగులు చేస్తే చాలు పాక్‌దే విజయం. అప్పటికే మిస్బా ఉల్ హక్ (43) రెండో బంతికి సిక్స్ బాదడంతో టీమ్‌ఇండియా అభిమానుల్లో కంగారు మొదలైంది. అయితే మూడో బంతికి మిస్బా ఉల్ హక్ స్కూప్ షాట్‌కు యత్నించగా.. నేరుగా షార్ట్ ఫైన్ లెగ్‌లో కాచుకొని ఉన్న శ్రీశాంత్ చేతిలో పడటం.. టీమ్‌ఇండియా అభిమానుల కేరింతలు.. టైటిల్‌ను భారత క్రికెటర్లు అందుకోవడం చకచకా జరిగిపోయాయి.

# నాది గోవానే: భారత ఫీల్డింగ్ కోచ్ ఛాన్స్‌పై జాంటీ రోడ్స్ ఆసక్తికర వ్యాఖ్యలు



భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వచ్చాక.. సహాయక సిబ్బందిని ఎంపిక చేసుకున్నాడు. బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికాకు చెందిన మోర్నీ మోర్కెల్‌ను తీసుకున్నాడు. ఇక ఫీల్డింగ్ కోచ్‌గానూ సఫారీ జట్టు మాజీ క్రికెటర్ జాంటీ రోడ్స్‌ను తీసుకుంటాడని వార్తలు వచ్చాయి. రోడ్స్‌ను గంభీర్ రికమెండ్ చేసినట్లు కూడా సమాచారం. కానీ, బీసీసీఐ మాత్రం విదేశీ ఫీల్డింగ్ కోచ్ వద్దన్నట్లు గంభీర్ ప్రతిపాదనను తిరస్కరించింది. తాజాగా బీసీసీఐ నిర్ణయంపై జాంటీ రోడ్స్ స్పందించాడు. గంభీర్‌తో కలిసి ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టుకు రోడ్స్ పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే, గంభీర్ రికమెండ్ చేసినా తనకు కోచ్‌గా అవకాశం రాకపోవడంపై రోడ్స్ ఆశ్చర్యం వ్యక్తంచేశాడు.

"గంభీర్ నన్ను కోరినట్లుగా వార్తలు వచ్చాయి. అయినా, బీసీసీఐ తిరస్కరించడం నమ్మశక్యం కానిదిగా ఉంది. భారత్‌కు అంతర్జాతీయ కోచ్ అవసరం లేదని వారు భావిస్తున్నట్లుంది. అయితే, నేను లోకల్. నాది గోవా. నా పేరు జాంటీ రోడ్స్. ఫీల్డింగ్ కోచ్‌గా అవకాశం రాకపోవడంపై నిరాశగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేం. ఇప్పటివరకు ఫీల్డింగ్ కోచ్‌లుగా వ్యవహరించిన దిలీప్, శ్రీధర్ మంచి పనితీరు కనబరిచారు. భారత క్రికెట్‌లో చాలా మార్పులు తెచ్చారు. వారికివే నా హ్యాట్సాఫ్. ధోనీ నాయకత్వం నుంచి విరాట్ కెప్టెన్సీ వరకు ఫిట్‌నెస్‌పై తీవ్రస్థాయిలో కృషి చేశారు. ఇప్పుడదే కొనసాగుతోంది. ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు చాలామంది సీనియర్లు జట్టులో ఉండేవారు. అప్పుడు, ఇప్పుడు ఐపీఎల్‌లోనూ తన ఫిట్‌నెస్‌తో వారికి మార్గదర్శకుడిగా మారారు. విరాట్ కోహ్లీ కూడా నిరంతరం ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టేవాడు. ఇప్పుడు సెలక్షన్ ప్రక్రియకు అదొక నిబంధనగా మారిపోయింది. అందుకే, ఫీల్డింగ్‌లో భారత్ అత్యుత్తమంగా తయారైంది" అని రోడ్స్ వ్యాఖ్యానించాడు.

జాంటీ రోడ్స్ మెరుపు ఫీల్డింగ్ విన్యాసాలతో ప్రపంచంలోనే మేటి ఫీల్డర్‌గా గుర్తింపు పొందాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఫీల్డింగ్ కోచ్‌గా మారాడు. ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు సుదీర్ఘకాలం పాటు ఫీల్డింగ్ కోచ్‌గా వ్యవహరించాడు. 2022 సీజన్‌కు ముందు లఖ్‌నవూ కోచింగ్ స్టాఫ్‌లో చేరారు.

# ఆ వార్త తెలియగానే.. ఐదు నిమిషాలు అలాగే ఉండిపోయా: బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్

: ఏరికోరి, బీసీసీఐను ఒప్పించి మరీ దక్షిణాఫ్రికా పేసర్ మోర్నీ మోర్కెల్‌ను గౌతమ్ గంభీర్ బౌలింగ్ కోచ్‌గా తెచ్చుకున్నాడు. సెప్టెంబర్ 19 నుంచి బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే చెన్నైకి చేరుకున్న టీమ్‌ఇండియా సాధనను ముమ్మరం చేసింది. జట్టు ఆటగాళ్లతో కలిసి మోర్నీ మోర్కెల్ ప్రాక్టీస్ చేయిస్తున్నాడు. అయితే, బౌలింగ్ కోచ్‌గా అవకాశం రావడంపై మోర్నీ స్పందించాడు. బీసీసీఐ నుంచి ఈ వార్త తెలియగానే తాను ఐదు నిమిషాలపాటు అలాగే కూర్చుండిపోయినట్లు గుర్తు చేసుకున్నాడు. తన తండ్రి ఈ విషయాన్ని తెలిపేందుకు ఫోన్ చేసి చెప్పినట్లు పేర్కొన్నాడు.




"మా నాన్న నుంచి నాకు ఫోన్ వచ్చింది. బౌలింగ్ కోచ్‌గా ఎంపికైనట్లు చెప్పారు. ఆ ఫోన్ కట్ చేసిన తర్వాత ఓ ఐదు నిమిషాలు అలాగే ఉండిపోయా. అసలు ఏం జరుగుతుందో అర్థం చేసుకోవడానికి కాస్త సమయం పట్టింది. ఆ తర్వాత మళ్లీ నాతో మాట్లాడారు. అప్పటికీ నా వైఫ్ దగ్గరకు వెళ్లలేదు. సాధారణంగా ఇలాంటి విషయాలు తెలిశాక.. దానిని భార్యతో పంచుకుంటారు. కానీ నేను మాత్రం మా నాన్నతో మాట్లాడుతూనే ఉండిపోయా. క్రికెటర్‌గా, క్రికెట్‌కు అభిమానిగా అది నాకెంతో ప్రత్యేక క్షణం. అందుకే, ఆ మధుర క్షణాలను నేనే ఆస్వాదించాలని భావించా. ఓ ఐదారు నిమిషాలు రూమ్‌లోనే ఉండిపోయా. తర్వాత కుటుంబసభ్యులతో పంచుకున్నా. ఇప్పుడు మీ ముందున్నా" అని మోర్నీ వ్యాఖ్యానించాడు.

రాబోయే సిరీస్‌లపై దృష్టి..

"భారత్ జట్టుపై చాలా మ్యాచ్‌లు ఆడా. ఐపీఎల్‌లో టీమ్‌ఇండియా ఆటగాళ్లతో కలిసి ఆడా. ఇప్పుడు బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టా. ఇప్పుడున్న జట్టు సభ్యులతో కలిసిపోవాలి. ఐపీఎల్‌లో కొందరితో ఇప్పటికే పరిచయం ఉండటంతో అదేమంత పెద్ద కష్టం కాదు. ట్రైనింగ్ క్యాంప్‌లో ప్రతిఒక్కరితో మాట్లాడా. నావరకు మొదటి సిరీస్ చాలా ముఖ్యమైంది. కుర్రాళ్లను అర్థం చేసుకోవడానికి చక్కగా ఉపయోగపడుతుంది. వారి బలాలు, బలహీనతలు తెలుస్తాయి. మెరుగయ్యేందుకు నేనేం చేయాలనే దానిపై ఓ స్పష్టత వస్తుంది. భవిష్యత్తులో కీలక సిరీస్‌లను భారత్ ఆడనుంది. అక్కడ అద్భుత ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఇప్పట్నుంచే సన్నద్ధత మొదలైంది. జట్టులోని ప్రతి ఒక్కరూ ప్రొఫెషనల్ క్రికెటరే. తప్పకుండా మా అనుబంధం బాగుంటుందని భావిస్తున్నా" అని మోర్కెల్ తెలిపాడు.

# కాస్ తీర్పుపై అప్పీల్‌కు వినేశ్ ఫొగాట్ ముందుకురాలేదు: హరీశ్ సాల్వే

దిల్లీ: కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (కాస్) తీర్పును సవాల్ చేయడానికి స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ( సుముఖత వ్యక్తంచేయలేదని ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే(%ఝుఞఎవతీ ఝుతీఅంష్ర ఝుశ్రీజవ%) వెల్లడించారు. అధిక బరువు కారణంగా పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో పోటీ చేయడానికి వీలులేకుండా ఆమెపై అనర్హత వేటు పడిన సంగతి తెలిసిందే. దాంతో ఉమ్మడిగా రజత పతకం ఇవ్వాలంటూ ఆమె చేసిన అభ్యర్థనకు కాస్‌లో సానుకూల ఫలితం రాలేదు.




కాస్ తీర్పు అనంతరం రెజ్లింగ్‌కు వీడ్కోలు చెప్పేసి, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరింది. తర్వాత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "కాస్‌లో కేసును నా పేరు మీదనే ఫైల్ చేశా. మామూలుగా అయితే దేశం పేరుతో చేయాల్సిఉంది. కానీ, ప్రభుత్వం, ఐవోఏ నుంచి నాకు మద్దతే లేదు. అసలు వారు మెడల్‌ను ఎప్పుడో వదిలేసేశారు. హరీశ్ సాల్వే కేసును వాదించేందుకు వచ్చారు. మేమంతా దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున మద్దతు దక్కాల్సింది. కానీ, వారంతా మీడియాకు బైట్లు ఇచ్చే బిజీలో ఉండిపోయారు. దీంతో థర్డ్ పార్టీగానే కాస్‌లో మేం వాదనలు వినిపించాం" అని ఆమె విమర్శలు చేసింది. ఈనేపథ్యంలోనే సాల్వే నుంచి స్పందన వచ్చింది. ఫొగాట్ న్యాయవాదుల నుంచి సమన్వయం లోపించిందని చెప్పారు.

"తొలుత కొంతకాలం సమన్వయలోపం కనిపించింది. ఫొగాట్ న్యాయవాదులు మాతో ఎలాంటి వివరాలు పంచుకోవడానికి ముందుకురాలేదు. మేం ఈ కేసుపై ఎంతో ఫైట్ చేశాం. అలాగే కాస్ తీర్పును సవాల్ చేసేందుకు స్విస్ కోర్టు ఆఫ్ అప్పీల్‌కు వెళ్దామని ఆఫర్ చేశాను. అయితే దానిపై ముందుకువెళ్లడానికి ఆమె ఆసక్తి చూపలేదు" అని వెల్లడించారు. పారిస్ ఒలింపిక్స్ మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ కనీసం రజతం ఖాయం చేసుకుంది. కానీ, ఫైనల్‌కు ముందు బరువు చూసే సమయానికి 100 గ్రాములు అదనంగా ఉండటంతో ఆమెపై అనర్హత వేటు పడింది. దీన్ని సవాలు చేసన్తూ సంయుక్తంగా తనకు రజత పతకం ఇవ్వాలని వినేశ్ కాస్‌ను ఆశ్రయించినా ప్రయోజనం లేకపోయింది.

త్వరలో జరగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో వినేశ్ కాంగ్రెస్ తరఫున పోటీపడుతోంది. జులానా నియోజకవర్గం నుంచి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ ఐదున ఎన్నికలు జరగనుండగా..ఎనిమిదిన ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# భారత జట్ల హ్యాట్రిక్

దిల్లీ: ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత జట్ల జైత్రయాత్ర కొనసాగుతోంది. ఇటు పురుషులు, అటు మహిళలు వరుసగా మూడో విజయం నమోదు చేశారు. శుక్రవారం మూడో రౌండ్లో పురుషుల జట్టు 3.5-0.5తో హంగేరిపై విజయం సాధించగా.. మహిళల బృందం 3-1తో స్విట్జర్లాండ్‌ను ఓడించింది. పురుషుల్లో తెలుగు కుర్రాడు, గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి.. పీటర్‌ను ఓడించగా, దొమ్మరాజు గుకేశ్... కొజాక్‌పై నెగ్గాడు. టమస్‌ను ప్రజ్ఞానంద ఓడించాడు. గబార్‌తో గేమ్‌ను విదిత్ డ్రా చేసుకున్నాడు. మహిళల్లో అలెగ్జాండ్రా కోస్తెనిక్ చేతిలో తెలుగమ్మాయి, గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక ఓడినప్పటికీ.. ఘజల్‌పై వైశాలి, సోఫియాపై దివ్య దేశ్‌ముఖ్, మరియాపై వంతిక పైచేయి సాధించి జట్టుకు విజయాన్నందించారు.



# కోహ్లీ 50వ సెంచరీ.. ఎవరి బౌలింగ్‌లో చేశాడో గంభీర్ ఠక్కున చెప్పేశాడు: చావ్లా

: ఐపీఎల్‌లో గౌతమ్ గంభీర్, విరాట్ కోహ్లీ () మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు గంభీర్ భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. స్టార్ క్రికెటర్ విరాట్‌తో అతడి సంబంధాలు ఎలా ఉంటాయనేది అందరిలోనూ ఆసక్తి కలిగింది. కానీ, దేశం కోసం ఆడేటప్పుడు తాము ఒకటేనని నిరూపించారు. ఇద్దరూ భారత్ విజయం కోసం పరితపించే వ్యక్తులే. ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ తమ జట్టు గెలుపు కోసం చివరివరకూ పోరాడేతత్వం వారి సొంతం. అందుకే, అప్పుడు ఆ వివాదం రేగిందనేది అందరి నోటా వచ్చే సమాధానం. కోహ్లీతో తనకు ఎలాంటి విభేదాలు లేవని గంభీర్ చెప్పకనే చెప్పిన ఓ సంఘటనను టీమ్‌ఇండియా వెటరన్ క్రికెటర్ పీయూశ్ చావ్లా ఓ కార్యక్రమంలో వెల్లడించాడు. భారత జట్టు క్రికెటర్లకు సంబంధించిన ప్రతి అంశంపైనా గంభీర్‌కు పట్టు ఉంటుందని వెల్లడించాడు.

మళ్లీ ఎర్ర బంతి పట్టారు..

"నేను, గంభీర్ కలిసి ఏదో షో చేస్తున్నాం. అక్కడ ఓ యాంకర్ 'విరాట్ కోహ్లీ 50వ సెంచరీ ఎప్పుడు చేశాడు? ఎవరి బౌలింగ్‌లో సింగిల్ తీశాడు?' అని ప్రశ్న అడిగారు. దానికి నేను సమాధానం ఇవ్వలేకపోయా. కానీ, గంభీర్ మాత్రం వెంటనే స్పందించాడు. ఏ మ్యాచ్‌లో చేశాడో కూడా చెప్పాడు. ఆ జవాబు చూశాక.. తమ మధ్య అసలేం జరగలేదని గౌతీ చెప్పకనే చెప్పినట్లు అనిపించింది. గంభీర్ చాలా క్లాస్. ప్రపంచంలోనే అత్యుత్తమ వ్యక్తుల్లో అతడొకరు" అని చావ్లా వ్యాఖ్యానించాడు.




అందుకే గౌతీ బెస్ట్..

గంభీర్‌లో ఏ లక్షణం బెస్ట్ అని మీరు అడగొచ్చు. ఏ విషయంలోనైనా స్ఫూర్తి నింపుతాడు. పూర్తి స్వేచ్ఛ ఇస్తాడు. మద్దతుగా నిలుస్తాడు. నీ దగ్గర అద్భుతమైన టాలెంట్ ఉందనుకోండి. ఐపీఎల్ సీజన్‌లో 14 మ్యాచుల్లోనూ రాణించలేకపోయినా ఏం అనడు. ఫామ్‌లోకి వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాడు.

భారత శక్తి

సోమవారం, 9 డిసెంబర్ 2024

# కాలుష్యంతో గర్భిణుల్లో ఫ్లూ

వాయు కాలుష్యం బారినపడకుండా గర్భిణులను కాపాడుకోవటం ఎంతైనా అవసరమని తాజా అధ్యయనం సూచిస్తోంది. గాలిలోని అతి సూక్ష్మ రేణువుల (యూఎఫ్‌పీలు) మూలంగా గర్భిణుల్లో శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్ ముప్పు పెరుగుతున్నట్టు తేలటమే దీనికి కారణం. వాయు కాలుష్యం



ఊపిరితిత్తుల్లోని రక్షణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పూ పెరుగుతుంది. మామూలుగానే గర్భిణులకు తీవ్ర ఫ్లూ ముప్పు ఎక్కువ. అయినా కూడా వాయు కాలుష్యం, ఇన్‌ఫ్లూయెంజా మధ్య సంబంధంపై ఇప్పటివరకూ పెద్దగా అధ్యయనాలు జరగలేదు. దీనిపై లోతుగా దృష్టి సారించాలని.. తల్లుల ఆరోగ్యం మీద స్వల్పకాలంలో, దీర్ఘకాలంలో పడే ప్రభావాలను నివారించటానికిది అవసరమని పరిశోధకులు చెబుతున్నారు. గర్భిణుల్లో రక్తం మరింత ఎక్కువగా పంప్ కావటం.. శ్వాసించేటప్పుడు ఎక్కువ మొత్తంలో గాలిని తీసుకోవటం, వదలటం.. పిండాన్ని రక్షించటానికి తోడ్పడే కొన్ని రోగనిరోధక కణాల్లో మార్పులు సంభవించటం వంటివన్నీ వీరిలో వైరల్ ఇన్‌ఫెక్షన్ ముప్పు పెరగటానికి దోహదం చేస్తున్నాయని వివరిస్తున్నారు. ఫ్లూ టీకా సమర్థమైంది, సురక్షితమైంది అయినప్పటికీ గర్భిణుల్లో దీని సామర్థ్యం 50% కన్నా తక్కువగానే ఉంటుంది. అందువల్ల టీకా తీసుకున్నప్పటికీ వీరికి శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ ముప్పు ఎక్కువగానే ఉంటుందని పరిశోధకులు గుర్తుచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది అకాల మరణాల్లో తొమ్మిదింటికి కాలుష్యమే కారణమవుతోంది. వాయు మిశ్రమాలు, అతి సూక్ష్మ రేణువులు ఎంతోమందికి ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాయు కాలుష్యంతో ప్రమాదం ఎక్కువగా గలవారిని గుర్తించి, కాపాడుకోవాల్సిన అవసరముందని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా ఫ్లూ, యూఎఫ్‌పీలు ఎక్కువగా ఉండే పట్టణ ప్రాంతాల్లో గర్భిణులను కాపాడుకోవటానికి కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# పాత జలుబు కొత్తగా..

ఇదిగో జలుబు అంటే అదిగో కరోనా అన్నట్టుగా మారింది పరిస్థితి. ఏ కొత్త వైరస్ విజృంభించినా మహమ్మారిలా మారుతుందేమోనని వణికిపోతున్నాం. కొవిడ్ అంతలా భయపెట్టింది! అందుకేనేమో మామూలుదైన హెచ్3ఎన్2 వైరస్‌కూ ఇప్పుడు బెంబేలెత్తిపోతున్నాం. నిజానికి అంత ఆందోళన అవసరం లేదు. కొవిడ్‌లా ఇదేమీ కొత్తది కాదు. ఏటా వచ్చే సీజనల్ ఫ్లూనే. అలాగని అసలే ప్రమాదం లేదనుకోలేం. కొందరికి తీవ్రంగానూ పరిణమించొచ్చు. కాబట్టి జాగ్రత్త అవసరం.

ఏటా కాలాల వారీగా వచ్చే ఫ్లూ మనదేశంలో అంత ప్రమాదకరమైంది కాదు. దీన్ని అంతగా పట్టించుకునేవారూ కాదు. స్వైన్‌ఫ్లూ రాకతో ఇదెంత ప్రమాదకరమైందో తెలిసొచ్చింది. అది కొందరిలో న్యూమోనియాకు దారితీయటం, ప్రాణాంతకంగా పరిణమించటం తెలిసిందే. అప్పటి నుంచీ ఫ్లూ విషయంలో నిర్లక్ష్యం తగదనే అవగాహన పెరిగింది. ఆసుపత్రుల్లోనూ ప్రత్యేకించి దీనిపై దృష్టి సారిస్తున్నారు. ప్రస్తుతం హెచ్3ఎన్2 కొత్తగా విజృంభిస్తుండటంతో కలకలం మొదలైంది. కాలాల వారీగా వచ్చే ఫ్లూలో ఇదొకరకం.

# ఆస్థమా శాపం కాదు

ఆస్థమా దీర్ఘకాల సమస్యే కావొచ్చు. జీవితాంతం వేధించేదే కావొచ్చు. అంతమాత్రాన భయపడాల్సిందేమీ లేదు. శాపంగా భావించాల్సిన పనీ లేదు. దీనికిప్పుడు మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. వీటిని క్రమం తప్పకుండా వాడుకుంటే ఆస్థమాను చాలావరకు నియంత్రణలో ఉంచుకోవచ్చు. అయితే మనదేశంలో మందులపై సరైన అవగాహన లేకపోవటం.. జబ్బు మీద అపోహలు, భయాలు నెలకొనటం పెద్ద సమస్యగా పరిణమిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆస్థమా బాధితులతో పోలిస్తే మనదేశంలో 13% మంది దీంతో బాధపడుతుండగా.. ఆస్థమా మరణాల్లో 42% మనదగ్గరే సంభవిస్తుండటం గమనార్హం. ఇలాంటి వ్యత్యాసాలను తగ్గించే ఉద్దేశంతోనే 'ఆస్థమా చికిత్స అందరికీ' అని వరల్డ్ ఆస్థమా డే నినదిస్తోంది. ఈ నేపథ్యంలో ఆస్థమా ఎందుకు వస్తుంది? ఎలా నియంత్రణలో ఉంచుకోవచ్చు? అనేవి తెలుసుకొని ఉండటం మంచిది.



ఆస్థమా ప్రధానంగా ఊపిరితిత్తుల్లోని గాలి గొట్టాల సమస్య. దీనికి మూలం అలర్జీ. కంట్లో నలుసు పడితే దురద పుడుతుంది కదా. కన్ను ఎరుపెక్కటం, నీరు కారవటమూ మొదలవుతాయి. సరపడని పదార్థాలు తగిలినపుడు ఊపిరితిత్తుల్లోనూ ఇలాగే జరుగుతుంది. మనం ముక్కుతో పీల్చుకునే గాలి శ్వాసనాళం ద్వారా ఊపిరితిత్తుల లోపలికి చేరుకుంటుంది. ఈ శ్వాసనాళం పైనుంచి రెండుగా చీలుతూ వచ్చి.. మళ్లీ చిన్నచిన్న గొట్టాలుగా విడిపోతూ.. అతి సూక్ష్మమైన గాలిగదుల్లోకి గాలిని చేరవేస్తుంది. సాధారణంగా దుమ్ము ధూళి ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు దగ్గు రావటం మామూలే. ఇది హాని కారకాలు లోపలికి ప్రవేశించకుండా, వాటిని బయటకు నెట్టివేయటానికి శరీరం చేసే ప్రయత్నమే. అయితే ఆస్థమా వచ్చే స్వభావం (అటోపీ) గలవారికి ఇలాంటి మామూలు విషయాలే పెద్ద సమస్యగా మారతాయి. దుమ్మూ ధూళి, పుప్పొడి, రసాయనాల వంటివి తగిలినప్పుడు లోపల అలర్జీ ప్రేరేపితమై గాలిగొట్టాలు విపరీతంగా స్పందిస్తుంటాయి. ఆస్థమాకు మూలం ఇదే. గాలిగొట్టాలకు అలర్జీ కారకాలు తగిలినప్పుడు రోగనిరోధక కణాలు అతిగా స్పందిస్తాయి. దీంతో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) మొదలవుతుంది. అప్పుడు గాలిగొట్టాల గోడలు ఉబ్బి, లోపలి మార్గం సన్నబడుతుంది. గాలి గొట్టాల్లో జిగురుద్రవం ఉత్పత్తీ పెరుగుతుంది. ఇది లోపలే చిక్కుకు పోతుంది. చుట్టుపక్కలా వాపు మాదిరి మార్పులు మొదలవుతాయి. దీంతో శ్వాస తీసుకోవటం, వదలటం కష్టమైపోతుంది. ఫలితంగా దగ్గు, పిల్లికూతలు, ఊపిరి అందక ఉక్కిరిబిక్కిరి అవటం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఈ లక్షణాలు కొందరిలో కొద్దిసేపే ఉండొచ్చు. ఒకట్రెండు లక్షణాలే ఉండొచ్చు. కొందరికి ప్రత్యేకించి కొన్ని సమయాల్లోనే తలెత్తొచ్చు. కొందరికి నిరంతరం వేధిస్తుండొచ్చు. కొందరికి ఎలాంటి లక్షణాలు లేకుండానూ ఆస్థమా ఉండొచ్చు (సైలెంట్ చెస్ట్).

ఎవరికి? ఎందుకు?

పిల్లల దగ్గర్నుంచి వృద్ధుల వరకూ ఎవరికైనా ఆస్థమా రావొచ్చు. అయితే ఆస్థమా బాధితుల్లో సుమారు సగం మందికి పదేళ్ల వయసులోపే తొలి లక్షణాలు మొదలవుతుంటాయి. ఆస్థమాతో బాధపడే పిల్లల్లో చాలామందిలో ఆరేళ్లలోపే తొలిసారి ఆస్థమా దాడి చేయటం చూస్తుంటాం. దీనికి ప్రధాన కారణం వంశపారంపర్యంగా సంక్రమించే జన్యువులు. అయితే తల్లిదండ్రులకు ఆస్థమా ఉన్నంత మాత్రాన పుట్టే పిల్లలకు తప్పకుండా రావాలనేమీ లేదు. తల్లిదండ్రులిద్దరికీ ఆస్థమా ఉంటే పిల్లలకు 70% వరకు రావొచ్చు. తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరికే ఆస్థమా ఉంటే 30% వరకు వచ్చే అవకాశముంది. అదేపనిగా అలర్జీ కారకాలకు గురవుతున్నప్పుడు జన్యువులు లేకపోయినా ఆస్థమా దాడి చేయొచ్చు. ఆస్థమా బాధితుల్లో సుమారు 6% మంది ఇలాంటివారే. పుట్టుకతో ఆస్థమా జన్యు స్వభావం ఉన్నా అందరికీ సమస్యలు తెచ్చిపెట్టకపోవచ్చు. చాలావరకు నిద్రాణంగానే ఉంటుంది. అలర్జీ కారకాల ప్రభావానికి గురైనప్పుడు ఈ జన్యు స్వభావం బయటపడుతుంది. ఎండుగజ్జి లేదా ఆహార అలర్జీ గల పిల్లలకు ఆస్థమా ముప్పు ఎక్కువ. మానసిక ఆందోళన, ఒత్తిడి, కొన్నిరకాల వృత్తులు, ఇన్‌ఫెక్షన్ల వంటివీ ఆస్థమాను ప్రేరేపించొచ్చు.

లక్షణాలేంటి?

దగ్గు.. ముఖ్యంగా పడని వాతావరణంలో దగ్గు వస్తుంటుంది. శ్వాస తీసుకోవటం, వదలటంలో ఇబ్బంది కలుగుతుంది. ఛాతీ బరువుగా, బిగుతుగానూ అనిపించొచ్చు. శ్వాసిస్తున్నప్పుడు, దగ్గినప్పుడు పిల్లికూతలు వస్తుంటాయి. అయితే అందరిలో అన్ని లక్షణాలూ ఉండాలనేమీ లేదు. కొందరికి దగ్గు ఒక్కటే ఉండొచ్చు. పిల్లికూతలు, ఆయాసం అంతగా ఉండకపోవచ్చు. దీని లక్షణాలూ వస్తూ పోతుంటాయి కూడా. కొందరికి ఉన్నట్టుండి తలెత్తొచ్చు. తీవ్రంగానూ ఉండొచ్చు. ఇలాంటి సమయంలో శ్వాస తీసుకోవటం చాలా కష్టమైపోతుంది.

ఇన్‌హేలర్లపై అనుమానాలొద్దు

ఇన్‌హేలర్లు సురక్షితం. ఆందోళన, అనుమానాలు వద్దు. ఆస్థమా చాలా తీవ్రంగా ఉంటేనే, చివరిదశలోనే ఇన్‌హేలర్లు వాడుతారని అనుకోవద్దు. ఇవి ప్రాథమిక, ఉత్తమ చికిత్స సాధనాలని తెలుసుకోవాలి. వీటితో తీసుకునే మందు మోతాదు మైక్రోగ్రాముల్లో ఉంటుంది. నేరుగా శ్వాసమార్గాల్లోకే చేరుకుంటుంది. కాబట్టి పెద్దగా నష్టమేమీ ఉండదు. ఈ మందులకు అలవాటు పడటమనేది ఉండదు.

ఆస్థమా పిల్లల విషయంలో– 'పెరిగే వయసు కదా. ఇప్పట్నుంచే ఇన్‌హేలర్లు ఎందుకు?' అని కొందరు వెనకాడుతుంటారు. స్టిరాయిడ్ల వాడకంతో ఎదుగుదల కుంటుపడుతుందని భయపడుతుంటారు. ఇది తప్పు. ఆస్థమా నియంత్రణలో లేకపోతేనే ఎదుగుదల దెబ్బతింటుంది. డాక్టర్ సూచించిన మోతాదులో మందు వాడితే ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు.

ఇన్‌హేలర్లు ఖరీదైనవని మరికొందరి అభిప్రాయం. మాత్రలతో పోలిస్తే వీటి ధర ఎక్కువే కావొచ్చు. కానీ వీటిని సరిగా వాడకపోవటం వల్ల ఆసుపత్రిలో చేరితే అయ్యే ఖర్చుతో పదేళ్లకు సరిపడిన ఇన్‌హేలర్ మందులు కొనుక్కోవచ్చు.

బయటి ఊళ్లకు వెళ్లినా వెంట ఇన్‌హేలర్లు తీసుకెళ్లాలి. వీటి వాడుకోవటాన్ని నామోషీగా భావించొద్దు. ఇన్‌హేలర్ వాడకంలో తప్పులు చేయొద్దు. దీన్ని నొక్కుతూనే మందును లోనికి పీల్చుకోవాల్సి ఉంటుంది. ఇన్‌హేలర్‌కు స్పేసర్‌ను జోడించి మందు పీల్చుకోవటం అన్ని విధాలా మంచిది.

# ఎండకు బాల గుండెలు జాగ్రత్త

ఎండ వేడిని తట్టుకోవటం ఎవరికైనా కష్టమే. గుండెలో రంధ్రాలతో పుట్టిన పిల్లలకైతే మరీ కష్టం. పుట్టిన తర్వాత గుండెజబ్బుల బారినపడే చిన్నారులకూ ఇబ్బందే. అందువల్ల వేసవిలో ఇలాంటి పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవటం తప్పనిసరి.



సాధారణంగా ఆక్సిజన్‌తో కూడిన 'మంచి' రక్తం, ఆక్సిజన్‌ను కణాలు వాడుకున్నాక మిగిలే 'చెడు' రక్తం ధమనుల్లో, సిరల్లో వేర్వేరుగా ప్రవహిస్తుంటుంది. గుండెలోనూ వేర్వేరు గదులు ఇవి కలిసిపోకుండా చూస్తాయి. అయితే గుండె గదుల మధ్య గోడలకు రంధ్రాలు గల పిల్లల్లో మంచి, చెడు రక్తం కలిసిపోతుంటాయి. దీంతో రక్తంలో ఆక్సిజన్ మోతాదు తగ్గిపోతుంది. ఫలితంగా అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందదు. అప్పుడు రక్తం సరిపోవటం లేదనే ఉద్దేశంతో శరీరం మరింత ఎక్కువగా రక్తం ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్తకణాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. వీటి సంఖ్య మరీ ఎక్కువైతే రక్తం బాగా చిక్కగా అవుతుంది. ఎండాకాలంలో దీని ముప్పు మరింత ఎక్కువవుతుంది.

రక్తం చిక్కబడితే ప్రమాదం

వేసవిలో వాతావరణ ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. వేడిని తట్టుకోవటానికి ఒంట్లోని నీరు చెమట రూపంలో ఎక్కువగా బయటకు పోతుంది. దీంతో ఒంట్లో నీటిశాతం తగ్గి, రక్తం చిక్కబడే ముప్పు తలెత్తుతుంది. ఒకవేళ వాంతులు, విరేచనాలు అవుతుంటే ఇది మరింత ఎక్కువవుతుంది కూడా. రక్తం చిక్కబడినప్పుడు తలనొప్పి, తీవ్రమైన అలసట, మగ వంటి లక్షణాలు (హైపర్ విస్కాసిటీ సిండ్రోమ్) తలెత్తుతాయి. రక్తం సిరల్లో గడ్డకట్టే ప్రమాదమూ (వీనస్ థ్రాంబోసిస్) ఉంటుంది. తలలోని సిరల్లో రక్తం గడ్డలు ఏర్పడితే మెదడులో చీము పట్టి పరిస్థితి తీవ్రమవుతుంది. కాబట్టి గుండె లోపాలతో పుట్టిన పిల్లల విషయంలో వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

జాగ్రత్తగా ఉండాలి

గుండె లోపాలు గల పిల్లలను ఎండలో ఎక్కువగా తిరగనీయొద్దు. వీరిని చెమట ఎక్కువగా పట్టే బీచ్‌ల వంటి చోట్లకు తీసుకెళ్లటం మంచిది కాదు.

నీరు, ద్రవాలు ఎక్కువగా తాగించాలి. పండ్ల రసాలు కూడా మంచివే.

వాంతులు, విరేచనాలు అవుతుంటే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైతే సెలైన్ ఎక్కించాల్సి ఉంటుంది.

గుండెలో రంధ్రం గల పిల్లలు తలనొప్పి వస్తుందన్నా, రోజూ జ్వరం వస్తున్నా, కళ్లు సరిగా కనిపించటం లేదన్నా తాత్సారం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైతే సీటీ స్కాన్ చేయించాలి. మెదడులో చీము, మెదడు సిరల్లో రక్తం గడ్డలుంటే తక్షణం చికిత్స చేయించాలి.

తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు.. మగత, ఆయాసం, అలసట ఉన్నప్పుడు రక్తం చిక్కదనాన్ని తెలిపే పీసీవీ పరీక్ష చేయించాలి. చిక్కదనం మరీ ఎక్కువైతే కొన్నిసార్లు కొంత రక్తాన్ని బయటకు తీయాల్సి రావొచ్చు.

రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గటం వల్ల కొందరు పిల్లలు నీలంగా మారుతుంటారు (బ్లూ బేబీస్). బిగ్గరగా ఏడ్చినా కూడా పెదవులు, గోళ్లు, ముఖం వంటివి నీలంగా మారుతుంటాయి. ఇలాంటి పిల్లలకు చిన్నప్పుడు షంట్ ఆపరేషన్ చేసి, కొద్ది సంవత్సరాల తర్వాత పెద్ద ఆపరేషన్ చేస్తుంటారు. వీరి విషయంలో వేసవిలో ఇంకాస్త ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే రక్తం చిక్కబడి, షంట్ మూసుకుపోయే ప్రమాదముంది. వీరికి అవసరాన్ని బట్టి డాక్టర్లు ఆస్ప్రిన్ మాత్రలు సూచిస్తుంటారు. వీటిని క్రమం తప్పకుండా వేసుకునేలా చూడాలి.

పుట్టిన తర్వాత– గుండె వైఫల్యం (కార్డియో మయోపతీ) తలెత్తిన పిల్లలకు దీర్ఘకాలం వైద్యం అవసరం. వీరికి డాక్టర్లు ఒంట్లోంచి నీరు ఎక్కువగా బయటకు పోవటానికి మందులు సూచిస్తుంటారు. ఈ మందులు వేసుకునేవారికి ఎండాకాలంలో మరింత ఎక్కువగా ఒంట్లోంచి నీరు బయటకు పోయి, ఖనిజ లవణాలు తగ్గిపోవచ్చు. దీంతో బాగా నీరసిస్తారు. కొన్నిసార్లు గుండె లయ తప్పొచ్చు. ఇది చాలా ఇబ్బందులకు దారితీయొచ్చు. కాబట్టి వీరి విషయంలో ముందే డాక్టర్‌ను సంప్రదించి, మందుల మోతాదులో అవసరమైన మార్పులు చేసుకోవాలి. పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడే పిల్లల విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. ఎండలో ఎక్కువగా తిరిగితే వీరికి వేసోవేగల్ సింకోప్ సమస్య తలెత్తొచ్చు. ఇందులో ఉన్నట్టుండి రక్తపోటు తగ్గిపోయి, పిల్లలు కింద పడిపోవచ్చు. కొన్నిసార్లు మరణించే ప్రమాదమూ ఉంటుంది. కాబట్టి పల్మనరీ హైపర్‌టెన్షన్ గల పిల్లలను ఎండలో ఎక్కువగా తిరగనీయకూడదు.

# సురక్షిత క్యాన్సర్ మందుల దిశగా..

సురక్షిత క్యాన్సర్ మందుల ఆవిష్కరణ దిశగా మరో ముందడుగు పడింది. కొన్ని క్యాన్సర్ చికిత్సలు గుండెను దెబ్బతీయటానికి గల కారణాన్ని యూసీఎల్ పరిశోధకులు గుర్తించారు మరి. క్యాన్సర్ చికిత్సలో అధునాతన ఔషధాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మరణాల నుంచి కాపాడుతున్నాయి. జీవనకాలాన్ని పెంచుతున్నాయి. అయితే కొన్ని క్యాన్సర్ చికిత్సలు గుండెను దెబ్బతీస్తుంటాయి. ఇది రకరకాల రూపాల్లో ఉండొచ్చు. కొందరిలో గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే.. కొందరిలో గుండె వైఫల్యం సంభవించొచ్చు. కానీ ఈ మందులు గుండెను ఎలా దెబ్బతీస్తున్నాయనేది తెలియకుండానే ఉండిపోయింది. దీని విషయంలో యూసీఎల్ పరిశోధకులు ఓ కొత్త విషయాన్ని గుర్తించారు. గుండెజబ్బు ముప్పు పెరగటానికి దోహదం చేసే రక్తంలోని ప్రొటీన్లు క్యాన్సర్ చికిత్సలో వాడే మందులతోనూ ప్రభావితమవుతున్నాయని కనుగొన్నారు. ఈ మందులు గుండెను ఎలా దెబ్బతీస్తున్నాయో విశ్లేషించటానికి, గుండెజబ్బు ముప్పు గలవారిని గుర్తించటానికి తమ అధ్యయన ఫలితాలు తోడ్పడగలవని పరిశోధకులు చెబుతున్నారు. మున్ముందు సురక్షిత క్యాన్సర్ మందుల ఆవిష్కరణకూ దారితీయగలవని ఆశిస్తున్నారు. గుండె వైఫల్యం వంటి గుండె జబ్బుల చికిత్సకు కొత్త మందుల రూపకల్పనకూ



ఈ అధ్యయనం దారులు తెరచింది. గుండెజబ్బు ముప్పుతో ముడిపడిన ప్రొటీన్లను అడ్డుకోవటం లేదా ముప్పును తగ్గించే ప్రొటీన్లను ప్రేరేపితం చేయగలిగే మందులతో మంచి ఫలితం కనిపించొచ్చని భావిస్తున్నారు.

# ఇదేం కడుపునొప్పి?

మీరు ఎండోస్కోపీ, కొలనోస్కోపీ చేయించుకున్నారు. పెద్దగా సమస్యలేమీ బయటపడలేదు. కాబట్టి ప్రమాదకరమైన జబ్బేదీ లేకపోవచ్చు. మీరు వాడుతున్న మందులతో అన్నవాహికలోకి జీర్ణరసాలు ఎగదన్నుకొని రావటం (రిఫ్లక్స్), డ్యుయోడినమ్ అల్సర్ సమస్యలు ఇప్పటికే తగ్గిపోయి ఉండాలి. అయినా నొప్పి, మంట తగ్గలేదంటే ఇతరత్రా సమస్యలేవైనా ఉన్నాయేమో చూడాల్సి ఉంటుంది. మీరు తెలిపిన లక్షణాలను బట్టి ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ (ఐబీఎస్) లేదా నాన్ అల్సర్ డిస్‌పెప్సియాలో ఏదో ఒకటి ఉండొచ్చని అనిపిస్తోంది. ఐబీఎస్‌లో రకరకాల లక్షణాలుంటాయి. వీటిల్లో ఒకటి తరచూ నొప్పి రావటం. విరేచనాలు, మలబద్ధకం కూడా ఉండొచ్చు. కొందరిలో ఇవి రెండూ కలిసి ఉండొచ్చు. నాన్ అల్సర్ డిస్‌పెప్సియాలో పుండు లేకపోయినా అజీర్ణం, మంట వంటివి వేధిస్తుంటాయి. కాబట్టి ఆయా లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. నొప్పి, మంట తగ్గటానికి ఒమిప్రొజోల్ ఒక్కటే కాదు.. ఇతరత్రా మందులూ ఉన్నాయి. ముఖ్యంగా ప్రొకైనటిక్స్ రకం మందులు మేలు చేస్తాయి. ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ అయితే పేగుల కదలికలను నియంత్రించే మందులు ఉపయోగపడతాయి. వీటిని వైద్యుల పర్యవేక్షణలో ఆరంభించాల్సి ఉంటుంది. ముందుగా ఏ మందు పనిచేస్తుందో గుర్తించి, వాటిని వాడుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు మానసిక ఒత్తిడితోనూ నొప్పి, మంట వంటివి తలెత్తొచ్చు. కాబట్టి యోగా, ధ్యానం వంటి వాటితో మానసిక ప్రశాంతత సాధించేందుకు ప్రయత్నించాలి. ఏవైనా పదార్థాలు తిన్నప్పుడు ప్రత్యేకించి నొప్పి, మంట వస్తున్నట్టు గుర్తిస్తే ఆపెయ్యాలి. ఐబీఎస్ గలవారికి త్వరగా జీర్ణం కాని పిండి పదార్థాలు



తక్కువగా ఉండే లో ఫాడ్‌మ్యాప్ ఆహార పద్ధతి ఉపయోగపడుతుంది. దీని గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకోవాలి. కొన్ని జబ్బులు పరీక్ష చేసినప్పుడు చిన్నగా ఉండటం వల్ల కనిపించకపోవచ్చు. కొంతకాలం తర్వాత బయటపడొచ్చు. కాబట్టి మీరు క్రమం తప్పకుండా వైద్యుడిని సంప్రదిస్తూ ఉండటం మంచిది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy